సమగ్ర సమాచార పత్రిక

# ముద్ర

www.mudranews.in

హైదరాబాద్
మంగళవారం, 05.05.2026

www.mudranews.in | @mudranews

సంపుటి:13 సంచిక: 193
పేజీలు: 08 వెల: రూ. 5



| పశ్చిమ బెంగాల్ (293/293) | | |
|---|---|---|
| పార్టీ | ఆధిక్యం | గెలుపు |
| తృణమూల్ + | 2 | 77 |
| భాజపా | 2 | 206 |
| కాంగ్రెస్ | - | 2 |
| వామపక్షాలు | - | 2 |
| ఇతరులు | - | 2 |

| తమిళనాడు (234/234) | | |
|---|---|---|
| పార్టీ | ఆధిక్యం | గెలుపు |
| డీఎంకే+ | - | 74 |
| అన్నాడీఎంకే+ | - | 53 |
| టీవీకే | - | 107 |
| ఇతరులు | - | - |

| అస్సాం (126/126) | | |
|---|---|---|
| పార్టీ | ఆధిక్యం | గెలుపు |
| భాజపా+ | - | 102 |
| కాంగ్రెస్ + | - | 21 |
| ఏఐయూడీఎఫ్ | - | 2 |
| ఇతరులు | - | 1 |

| పుదుచ్చేరి (30/30) | | |
|---|---|---|
| పార్టీ | ఆధిక్యం | గెలుపు |
| ఎన్నార్ కాంగ్రెస్+ | - | 18 |
| కాంగ్రెస్+ | - | 6 |
| టీవీకే+ | - | 3 |
| ఇతరులు | - | 3 |

| కేరళ (140/140) | | |
|---|---|---|
| పార్టీ | ఆధిక్యం | గెలుపు |
| ఎల్డీఎఫ్ | - | 35 |
| యూడీఎఫ్ | - | 102 |
| ఎన్డీయే | - | 3 |
| ఇతరులు | - | - |

## కూలిన
# కోటలు

**ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో 3 బీజేపీ, 1 కాంగ్రెస్, 1 హంగ్**

**ఐదు రాష్ట్రాల తీర్పు దేశ రాజకీయాల్లో భారీ మార్పునకు నాంది**

- మూడు రాష్ట్రాల్లో బీజేపీ దూకుడు.. కేరళంలో కాంగ్రెస్ పునరాగమనం
- బెంగాల్ నుంచి అస్సాం వరకు కాషాయ జైత్రయాత్ర
- కేరళలో కమ్యూనిస్టు పాలనకు చెక్..
- తమిళనాడు విజయ్ సొంతం
- పాత దిగ్గజాలకు షాక్.. కొత్త శక్తులకు ప్రజల మద్దతు
- ప్రాంతీయ రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభం
- వారసత్వ రాజకీయాలకు ఓటర్ల తూటాలు
- అభివృద్ధి, కొత్త నాయకత్వానికి ప్రజల గ్రీన్ సిగ్నల్

**ముద్ర డెస్క్ :** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు భారత రాజకీయాల్లో కొత్త మార్పులు తెస్తున్నాయి. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిల్లో బీజేపీ తన జైత్రయాత్రను కొనసాగించగా, కేరళలో దశాబ్ద కాలం తర్వాత కాంగ్రెస్ మళ్ళీ పీఠాన్ని దక్కించుకుంది. అయితే, అందరినీ విస్మయానికి గురిచేస్తూ తమిళనాడులో నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభంజనం సృష్టించి, రాష్ట్రాన్ని హంగ్ దిశగా నడిపించింది.

**బెంగాల్‌లో కాషాయ రేఖ - అస్సాంలో హిమంత హ్యాట్రిక్**

పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ 15 ఏళ్ల పాలనకు బీజేపీ చరమగీతం పాడింది. సువేందు అధికారి నాయకత్వంలో 200 కంటే ఎక్కువ స్థానాల్లో విజయకేతనం ఎగురవేసి, బీజేపీ అక్కడ మొదటి సారి అధికార పీఠాన్ని కైవసం చేసుకుంది. అటు అస్సాంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తన అభివృద్ధి మంత్రంతో వరుసగా మూడోసారి బీజేపీని విజయతీరాలకు చేర్చి హ్యాట్రిక్ నమోదు చేశారు. పుదుచ్చేరిలో కూడా ఎన్ రంగస్వామి నేతృత్వంలోని ఎన్ఆర్ కాంగ్రెస్–బీజేపీ కూటమి మళ్ళీ అధికారాన్ని నిలబెట్టుకుంది.

**కేరళలో మళ్ళీ చేయి - ఎల్డీఎఫ్ పతనం**

కేరళలో పినరయి విజయన్ వరుసగా మూడోసారి గెలిచి రికార్డు సృష్టిస్తారన్న అంచనాలను ఓటర్లు తలకిందులు చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 100 కంటే ఎక్కువ స్థానాల్లో ఆధిక్యం సాధించి తిరుగులేని విజయాన్ని అందుకుంది. పదేళ్ల కమ్యూనిస్టు పాలనపై ఉన్న అసంతృప్తి, ముఖ్యంగా ఆర్థిక సంక్షోభం, అవినీతి ఆరోపణలు కాంగ్రెస్‌కు పట్టం కట్టేలా చేశాయి. సతీశన్, చెన్నితల నాయకత్వంలో యూడీఎఫ్ మళ్ళీ కేరళ కోటను హస్తగతం చేసుకుంది.

**తమిళనాడులో విజయ్ విప్లవం**

తమిళనాడు ఫలితాలు ఈ ఎన్నికల్లోనే అత్యంత సంచలనంగా మారాయి. ఎవరూ ఊహించని విధంగా నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం 109 స్థానాల్లో ముందంజలో ఉండి, అతి పెద్ద పార్టీగా

మిగతా 02లో

## పాలమూరు నుంచే
# కవిత అడుగు

**కృష్ణా జలాల కోసం కవిత శంఖారావం**

- పాలమూరు నుంచే టీఆర్ఎస్ ఉద్యమానికి శ్రీకారం
- 8న చౌదరిగూడెంలో భారీ రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ
- పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై కవిత ఆగ్రహం
- నీటి హక్కుల కోసం ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం
- పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ రక్షణ సేన నాయకులు

**ముద్ర, హైదరాబాద్ :** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీని స్థాపించిన తర్వాత ఆ పార్టీ అధినేత్రి, ఉద్యమ నాయకురాలు కల్వకుంట్ల కవిత పాలమూరు గడ్డ మీది నుంచే రాజకీయంగా మొదటి అడుగు వేయనున్నారు. పార్టీ స్థాపించిన తర్వాత జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు తీసుకుని ముందుకు సాగుతానని ప్రకటించిన కల్వకుంట్ల కవిత అన్నట్టుగానే ఈనెల 8న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి కృష్ణా జలాల సాధనకు శంఖారావం పూరించనున్నారు. 8న ఉదయం జోగులాంబ అమ్మవారిని దర్శనం చేసుకోనున్న కవిత అదే రోజు సాయంత్రం పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రతిపాదించిన కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సమీపంలోని చౌదరిగూడెం వద్ద బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.
టీఆర్ఎస్ పార్టీ స్థాపించిన తర్వాత తన మొదటి ప్రాధాన్యతగా కృష్ణా జలాల సాధనకు శ్రీకారం చుట్టారు. ఈనెల 8న చౌదరిగూడెం వద్ద “పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ” నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకుని 12 ఏళ్లు గడిచిన తర్వాత కూడా కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ వెనుకబడి ఉండటానికి పాలకుల లోపభూయిష్ట విధానాలే కారణమని పలు వేదికలపై నుంచి కవిత స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నీళ్లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మన బీళ్లకు మళ్లించుకునేందుకు తమ వద్ద స్పష్టమైన విధానాలు ఉన్నాయని కూడా ప్రకటించారు. ఈ క్రమంలోనే కృష్ణా నీళ్ల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ ప్రకటించే దిశగా కవిత అడుగులు వేస్తున్నారు. మిగతా 02లో




## తెలంగాణలోనూ
# అధికారంలోకి వస్తాం

**దేశ విభజన వాదులకు గుణపాఠమిది**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

- ప్రజల తీర్పుతో స్పష్టమైన సందేశం
- దక్షిణాదికి అన్యాయమంటూ గగ్గోలు పెట్టిన స్టాలిన్, రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పారు
- బెంగాల్ ఫలితాలతో బీజేపీ శక్తి మరోసారి నిరూపితం
- అక్రమ చొరబాటుదారుల ఓటు హక్కుపై తీవ్ర విమర్శలు

03



- కరీంనగర్ ఘటనకు నేను రాజీనామా చేయాలనడం పెద్ద జోక్



## అన్నదాతల
# ఆందోళన

**జగిత్యాల కరీంనగర్ రహదారిపై బైఠాయింపు**

- వరి ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభించాలని డిమాండ్
- ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి
- పోలీసులకు, రైతులకు మధ్య తోపులాట

03

## గ్లోబల్ బ్రాండ్లుగా
# మన ఉత్పత్తులు

04

**ఏపీలో ప్రొడెక్టు పర్ఫెక్షన్ క్లస్టర్లపై చంద్రబాబు సమీక్ష**



# ప్రాంతీయం వర్సెస్ జాతీయం

ఐదు రాష్ట్రాల ఎన్నికల తీర్పుతో జాతీయ రాజకీయాల్లోనూ మార్పులు

ప్రాంతీయ పార్టీల దూకుడు.. జాతీయ పార్టీలకు కఠిన పరీక్ష

**ఐదు రాష్ట్రాల ఫలితాలు.. ఢిల్లీ రాజకీయాలకు దిశానిర్దేశం**

- బెంగాల్ నుంచే జాతీయ సమీకరణాలకు కీలక మలుపు
- బీజేపీ విస్తరణకు అవకాశం.. కాంగ్రెస్‌కు ఉనికి పోరాటం
- కేరళ-తమిళనాడు ఫలితాలు కాంగ్రెస్ భవితవ్యానికి నిర్ణాయకం
- విజయ్ ఎంట్రీతో తమిళనాడులో కొత్త రాజకీయ సమీకరణాలు
- 2029 దిశగా ప్రాంతీయ శక్తుల ప్రభావం పెరుగుదల
- బీజేపీ, కాంగ్రెస్‌కు కఠిన పరీక్షలే!

**ముద్ర, డెస్క్:** పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, అస్సాం, పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు కేవలం ప్రాంతీయ పోరాటాలు మాత్రమే కావు; ఇవి భారత జాతీయ రాజకీయాల గమనాన్ని నిర్ణయించే సెమీఫైనల్స్ వంటివి. ఈ ఎన్నికల ఫలితాలు అటు అధికార బీజేపీకి, ఇటు ఉనికి కోసం పోరాడుతున్న కాంగ్రెస్‌కు అగ్నిపరీక్షగా మారనున్నాయి.

**బీజేపీకి తిరుగుండదా?**

ఈ ఐదు రాష్ట్రాల్లో అందరి కళ్ళు పశ్చిమ బెంగాల్‌పైనే ఉన్నాయి. ఒకవేళ మిగతా 02లో



## ధాన్యం దళారుల పాలు
# ప్రభుత్వ నిర్వాకం

**కేటీఆర్ ఆగ్రహం**

03

- రైతుల మరణాలు ప్రభుత్వ హత్యలే
- ధాన్యం కొనుగోలు చేసే వరకు నిలదీస్తాం
- మోసపూరిత ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తాం



## విద్యుత్ అక్రమాలపై
# సీబీఐ విచారణ

**గత ప్రభుత్వ అక్రమాలు నిగ్గుతేలుస్తాం**


**కేబినెట్ భేటీలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు**

- భద్రాద్రి, యాదాద్రి విద్యుత్తు ప్లాంట్లలో జరిగిన అవకతవకలు, అక్రమాలపై విచారణ కమిషన్
- భూముల ధరల సవరణ, క్రమబద్ధీకరణ
- హిల్ట్ పాలసీలో దరఖాస్తు చేసుకునే వారికి అవకాశం
- బుగ్గవాగు నుంచి లెఫ్ట్ ఫ్లడ్ ఫ్లో కాలువ నిర్మాణానికి ఆమోదం

02

## ఇదీ AI ముద్ర

గతంలో ఓసారి.. ఇప్పుడు రెండోసారి పశ్చిమబెంగాల్ సీఎం మమతాబెనర్జీకి షాక్! ఆమె పోటీ చేసిన భవానీపూర్ స్థానం నుంచి ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి సువేందు అధికారి చేతిలో 15 వేలకుపైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు.



పిల్లల పెంపకం



పిల్లలు ఎక్కువగా ఇంట్లోనే నేర్చుకుంటారు. ప్రేమ, ఆప్యాయత ఉండాలి కానీ భయం, ఒత్తిడి ఉండకూడదు.

# విద్యుత్ అక్రమాలపై సీబీఐ విచారణ

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
గత ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోలు, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్రాజెక్టుల్లో జరిగిన అక్రమాలపై విచారణకు సంబంధించిన కమిషన్ నివేదికను కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రివర్గ విస్తరణలో మంత్రివర్గం దీనికి ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ భేటీలో మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకున్నది. సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి మంత్రి వర్గ భేటీలో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. విద్యుత్తు కొనుగోళ్లతో పాటు భద్రాద్రి, యాదాద్రి విద్యుత్తు ప్లాంట్లలో జరిగిన అవకతవకలు, అక్రమాలపై ప్రభుత్వం విచారణ కమిషన్ ను ఏర్పాటు చేసినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. 2024, మార్చి 14వ తేదీన కమిషన్స్ ఆఫ్ ఇన్క్వైరీ చట్టం ప్రకారం రిటైర్డ్ జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి అధ్యక్షతన కమిషన్ ఏర్పాటు చేసిందని చెప్పారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు 2024 జులైలో ఆయన విచారణ నుంచి తప్పుకోవటంతో జస్టిస్ మదన్ లోకూర్‌ను కమిషన్‌గా నియమించారన్నారు. 2024 అక్టోబర్లో కమిషన్ మొత్తం 114 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందని తెలిపారు. అనంతరం గతేడాది జనవరి 4న జరిగిన కేబినేట్ సమావేశంలో ఈ నివేదికపై తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై అడ్వకేట్ జనరల్ అభిప్రాయం తీసుకోవాలని నిర్ణయించిందన్నారు. నివేదికను పరిశీలించిన అడ్వకేట్ జనరల్ తన సూచనలు, అభిప్రాయాలను తెలియజేశారనీ వాటన్నింటినీ ఈ రోజు కేబినేట్ చర్చించిందని మంత్రి వివరించారు. ప్రధానంగా అంతర్రాష్ట్ర అంశాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఈ కేసులో ఉన్నాయన్న ఆయన అందుకే నిష్పాక్షిక దర్యాప్తు జరిపేందుకు సీబీఐ విచారణ అప్పగించాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.

రాష్ట్రంలో భూముల ధరలను సవరించాలని, కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. మార్కెట్ విలువల రేషనలైజేషన్ చేయడానికి రిజిస్ట్రేషన్ శాఖకు అనుమతి ఇవ్వడం జరిగింది. ఈనెల చివరి వారంలో సవరించిన విలువలు అమల్లోకి వస్తాయి. వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులు ఇప్పుడు ప్రభుత్వం చెల్లించే పరిహారం రేట్లపై అసంతృప్తితో ఉన్నారు. ధర పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందిస్తున్నారు. దీంతో పాటు వాస్తవంగా మార్కెట్ లో ఉన్న ధరలతో పోలిస్తే ప్రభుత్వం నిర్ణయించిన భూముల ధరలు భారీగా వ్యత్యాసమున్నాయి. అందుకు శాస్త్రీయ పద్ధతి అనుసరించి ఈ ధరలను సవరించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జిల్లాల్లో ఉండే మార్కెట్ విలువల రివిజన్ కమిటీలు అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకుని విలువలను సవరిస్తుంది.

హిల్ట్ పాలసీలో దరఖాస్తు చేసుకునే వారికి కూడా ఒక అవకాశం ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. భూముల ధరలు పెరిగే లోపు దరఖాస్తు చేసుకున్న వారికి ముందుగా పది శాతం చెల్లించే వెసులుబాటు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. వారికి ఇప్పుడున్న భూముల ధరలే వర్తిస్తాయి. మిగతా 90 శాతం 90 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుంది.

అకాల వర్షాలతో వివిధ జిల్లాల్లో పంటలు, పంట ఉత్పత్తులకు నష్టం వాటిల్లిన వివరాలు జిల్లా ఇన్ ఛార్జీ మంత్రులు తెప్పించుకుని రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

నల్గొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సంఘాన్ని నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డుకు అప్పగించే ఎంవోయూకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో నల్గొండ- రంగారెడ్డి మిల్క్ ప్రొడ్యూసర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ ( నార్మాక్) కు సంబంధించిన పాలు, పాల ఉత్పత్తులకు సంబంధించి డైరీ ప్లాంట్ నిర్వహణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ ఎన్డీడీబీ నిర్వహిస్తుంది.

తెలంగాణలో 9 జిల్లాల్లో 33/11 కేవీ సబ్ స్టేషన్ల వద్ద సోలార్ పవర్ జనరేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. పైలెట్ పద్ధతిన 18 చోట్ల ఈ సోలార్ జనరేషన్ ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. దాదాపు రూ.66.50 కోట్లతో 19 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టులను అమలు చేసేందుకు ఆమోదం తెలిపింది.

క్యూర్ పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్లలో పెండింగ్ లో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలు పన్నులను క్లియర్ చేరుకునేందుకు వన్ టైమ్ సెటిల్ మెంట్ ( ఓటీఎస్) వెసులుబాటు కల్పించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దాదాపు రూ. 5864 కోట్ల బకాయిలున్నాయి. జరిమానాలు, వడ్డీలన్నీ మినహాయించి వన్ టైమ్ సెటిల్మెంట్ ద్వారా .1686 కోట్లు వస్తాయని అంచనా వేసింది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలోనే వన్ టైమ్ సెటిల్మెంట్ పై ఈ బకాయిలు వసూలు చేసుకోవాలని మున్సిపల్ శాఖను ఆదేశించింది. హైదరాబాద్ జల మండలికి ఇవ్వాల్సిన నీటి బకాయిలను కూడా సర్దుబాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఖమ్మం జిల్లా కామేపల్లి వద్ద బుగ్గవాగు నుంచి లెఫ్ట్ ఫ్లడ్ ఫ్లో కాలువ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఖమ్మం జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు నీరు అందించనున్నారు.

రాష్ట్రంలోని అన్ని ఐటీఐలు (అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లు), పాలిటెక్నిక్లు, టీ శాట్ ను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువచ్చి, ఒకే గొడుగు కింద ఉంచాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్ నగర్లో ఆధునిక కూరగాయల మార్కెట్ కోసం 42 ఎకరాల భూమి కేటాయించేందుకు రాష్ట్ర మంత్రివర్గం తెలిపింది.

# దిగ్గజాల పతనం




**(మొదటి పేజీ తరువాయి)**
అవతరించింది. ముఖ్యమంత్రి స్టాలిన్ తన కంచుకోట కొలత్తూరులో ఓడిపోవడం డీఎంకే పతనానికి నిదర్శనంగా నిలిచింది. అన్నాడీఎంకే 55 స్థానాలతో, డీఎంకే 52 స్థానాలతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఏ పార్టీకీ 118 మార్కు అందకపోవడంతో, విజయ్ ఇప్పుడు ఇతర పార్టీల మద్దతుపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది.

**ముగిసిన ద్రవిడ యుగం - కొత్త శకానికి నాంది**

ఈ ఐదు రాష్ట్రాల తీర్పు భారత రాజకీయాల్లో స్పష్టమైన మార్పును సూచిస్తోంది. వారసత్వ రాజకీయాలను, సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్న వారిని ప్రజలు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. బెంగాల్‌లో మమత, కేరళలో విజయన్, తమిళనాడులో స్టాలిన్ వంటి దిగ్గజాలకు ఓటర్లు షాక్ ఇచ్చారు. అభివృద్ధిని, కొత్త ముఖాలను ఆదరిస్తూనే.. జాతీయ స్థాయిలో బీజేపీ పట్టును, ప్రాంతీయ స్థాయిలో విజయ్ వంటి కొత్త శక్తుల ఎదుగుదలను ఈ ఎన్నికలు ధృవీకరించాయి. రాబోయే కొద్ది రోజుల్లో తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై జరిగే రాజకీయ పరిణామాలు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించనున్నాయి.

# పాలమూరు నుంచే కవిత తొలి అడుగు



**(మొదటి పేజీ తరువాయి)**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదట శంకుస్థాపన చేసిన పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు 11 ఏళ్లు గడిచిన తర్వాత కూడా 50 పనులు పూర్తి చేయకపోవడంపై 'జనంబాట' కార్యక్రమంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ప్రాజెక్టుకు సత్వర అనుమతులు సాధించడంతో పాటు పనులు వేగంగా పూర్తి చేయించడానికి ఉద్యమ ప్రణాళిక ప్రకటించే దిశగా కవిత అడుగులు వేస్తున్నారు. తెలంగాణకు హక్కుగా దక్కే ప్రతి చుక్క నీటిని బీడు భూములకు మళ్లించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**'పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ' పోస్టర్ ఆవిష్కరణ**

పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టులో రంగారెడ్డి జిల్లాకు నీళ్లు ఇచ్చే కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సహా మూడు ప్యాకేజీల పనులను 11 ఏళ్ల తర్వాత కూడా ప్రారంభించకపోవడంపై ఉద్యమానికి కవిత శ్రీకారం చుట్టారు. ఈనెల 8న కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సమీపంలోని చౌదరి గూడెం వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకులు పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు సాధన పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు నవీన్ ఆచారి, గొంగళ్ల రంజిత్ కుమార్, సయ్యద్ ఇస్మాయిల్, నరేశ్ ప్రజాపతి, ఎదురుగట్ల సంపత్ గౌడ్, సీమ రమేశ్, బుచ్చిబాబు, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ ఎన్నికలపై ప్రభుత్వానికి హైకోర్టు షాక్



**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా, తమకు నచ్చిన వారికి నామినేటెడ్ కమిటీలను నియమించాలని చూసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. ఈ మేరకు నామినేటెడ్ పాలకవర్గాల నియామకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. మెమో నెం. 8719/2018/PACS-V ద్వారా తదుప రి ఉత్తర్వులు వెలువడే వరకు తాజా సహకార సంఘాల పాలక వర్గాలకు అవకాశం ఇస్తున్నట్లు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా వ్యవసాయ మార్కెట్ కమిటీల తరహాలో నామినేటెడ్ కమిటీలను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను హైకోర్టు సోమవారం విచారించింది. గత ప్రభుత్వం తరహాలోనే రాష్ట్ర ప్రభు త్వం ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా పీఏసీఎస్ పాలకవర్గాలను, డీసీసీబీ బోర్డులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

# రెండు కార్పొరేషన్లు, ఐదు పురాల్లో స్పెషలాఫీసర్ పాలన

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
రాష్ట్రంలోని గ్రేటర్ వరంగల్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లతోపాటు మరో ఐదు మున్సిపాలిటీల్లో పాలకవర్గాల గడువు ఈనెల 6వ తేదిన ముగియనుంది. దీంతో పాలకవర్గం గడువు ముగిసిన వెంటనే స్పెషల్ ఆఫీసర్ విధించనున్నారు. ఇప్పటికే ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో పాలకవర్గాలు కొలువుదీరిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 12 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలు ఉన్నాయి. వీటిలో జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీలను మినహాయిస్తే 130 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, అచ్చంపేట, సిద్దిపేట, జడ్చర్ల, కొత్తూరు, నకిరకల్ మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది.

**10యూఎల్బీలకు ఒకేసారి..**

రాష్ట్రంలోని 10 పట్టణ స్థానిక సంస్థలకు ప్రభుత్వం ఒకే సారి ఎన్నికలు నిర్వహించే యోచనలో ఉన్నట్టు అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీతో పాటు కొత్తగా ఏర్పాటు చేసిన సీఎంసీ, ఎంఎంసీ, గ్రేటర్ వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతోపాటు జడ్చర్ల, అచ్చంపేట, నకిరేకల్, కొత్తూరు, సిద్దిపేట్ మున్సిపాలిటీలకు ఒకే సారి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. క్యూర్ పరిధిలోని 3 మున్సిపల్ కార్పొరేషన్లలో ఇప్పటికే వార్డుల పునర్విభజన కూడా ఫైనల్ చేసిన విషయం విధితమే. జనగణన తర్వాత ఎంటీపీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ముగిసిన తర్వాత మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

# తెలంగాణలోనూ ఎస్ఐఆర్ అమలు



**ముద్ర, హన్మకొండ :**
బెంగాల్ లో మాదిరిగానే తెలంగాణలోనూ ఎస్ఐఆర్ అమలు చేయాల్సిన అవసరం ఉందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అభిప్రాయపడ్డారు. అందుకోసం కేంద్రం అన్ని రకాలుగా సిద్ధమవుతోందని చెప్పారు. సోమవారం హన్మకొండలో ఆయన మీడియాతో మాట్లాడారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సాధించిన ఘన విజయం తర్వాత విపక్షాల్లో వణుకు మొదలైందని అన్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికలకు పునాది వేసేందుకే ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 10న హైదరాబాద్ వస్తున్నారని చెప్పారు. లక్ష మందితో ఈ భారీ సభ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగనుందన్నారు. వచ్చే రెండు రోజులు కేసీఆర్ కు టీవీని దూరంగా ఉంచంచాలనీ లేదంటే ఆయనకు గుండెపోటు వచ్చే అవకాశం ఉందని సెటైర్లు వేశారు. కొందరికి పార్టీలు పెట్టడం, డబ్బులు వసూలు చేయడం వ్యాపారంగా మారిందన్నారు. 'కేసీఆర్‌తో ఎలాంటి పొత్తులూ ఉండవు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రెండేళ్లు నాన్చి సీబీఐకి అప్పగించారు. సీబీఐ తన పని తాను చేసుకుపోతుంది. తెలంగాణలో ఆస్తులు అమ్ముకుంటే తప్ప ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వచ్చే పరిస్థితి లేదు. ఇక రాష్ట్రంలో అభివృద్ధి పనుల గురించి ఏం మాట్లాడతాం. సన్నబియ్యం ఇస్తున్నామని సీఎం రేవంత్ అంటున్నారు.. వాస్తవానికి ఆ బియ్యం ఇస్తుంది నరేంద్ర మోదీనే. కేసీఆర్ పెట్టిన పంగనామాలను రేవంత్ రెడ్డి కంటిన్యూ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైంది' అని అన్నారు.

# ప్రాంతీయం వర్సెస్ జాతీయం

**(మొదటి పేజీ తరువాయి)**
బీజేపీ బెంగాల్ గడ్డపై జెండా పాతితే, అది భారత రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపు అవుతుంది. హిందీ హృదయభూమికి పరిమితమనే ముద్రను చెరిపేసి, తూర్పు, దక్షిణ భారత్‌లోనూ తిరుగులేని శక్తిగా ఎదిగినట్లు అవుతుంది. అస్సాంలో అధికారాన్ని నిలబెట్టుకుని, బెంగాల్, పుదుచ్చేరిలను దక్కించుకుంటే కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి నైతిక బలం పెరగడమే కాకుండా, రాజ్యసభలోనూ బలం పెరిగి కీలక బిల్లుల ఆమోదం సులభతరం అవుతుంది.

**కాంగ్రెస్ అస్తిత్వ పోరాటం - కేరళ, తమిళనాడుపైనే ఆశలు**


కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమికి కేరళ, తమిళనాడు అత్యంత కీలకం. గత కొన్ని ఎన్నికలుగా వరుస ఓటములతో కుంగిపోయిన కాంగ్రెస్‌కు ఈ రెండు రాష్ట్రాలు లైఫ్ లైన్ వంటివి. ముఖ్యంగా కేరళలో అధికారం చేజిక్కించుకోలేకపోతే, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వంపై మరిన్ని ప్రశ్నలు తలెత్తుతాయి. తమిళనాడులో డీఎంకేతో కలిసి అధికారాన్ని పంచుకోవాలని ఆశిస్తున్నప్పటికీ, ప్రాంతీయ పార్టీల ఆధిపత్యం పెరిగే కొద్దీ కాంగ్రెస్ ఒక జూనియర్ భాగస్వామిగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది.

**లెఫ్ట్ పట్టు.. విజయ్ ఎంట్రీ మారుతున్న సమీకరణాలు**

కేరళలో ఎల్డీఎఫ్ వరుసగా మూడో సారి అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూస్తోంది, ఇది జరిగితే కాంగ్రెస్ పరిస్థితి మరింత ఘోరంగా మారుతుంది. మరోవైపు, తమిళనాడులో నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే రాజకీయాల్లోకి రావడం సరికొత్త టెన్షన్ పుట్టిస్తోంది. దశాబ్దాలుగా ఉన్న డీఎంకే-ఏఐఏడీఎంకే మధ్య కేంద్రీకృతమైన రాజకీయాలను విజయ్ ఎంతవరకు ప్రభావితం చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. విజయ్ ఓట్ల చీలిక కాంగ్రెస్-డీఎంకే కూటమికి నష్టం కలిగిస్తే, అది జాతీయ స్థాయిలో ప్రతిపక్షాల ఐక్యతపై దెబ్బకొడుతుంది.

**ప్రాంతీయ పార్టీల ప్రాభవం.. జాతీయ పార్టీల సవాల్**

ఈ ఎన్నికల్లో జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రాంతీయ పార్టీల నుంచి గట్టి సవాల్ ఎదురవుతోంది. మమతా బెనర్జీ, స్టాలిన్, పినరయి విజయన్ వంటి బలమైన నాయకులు తమ కోటలను కాపాడుకోవాలని చూస్తున్నారు. ఈ ప్రాంతీయ శక్తులు బలోపేతం అయితే, 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి జాతీయ రాజకీయాల్లో థర్డ్ ఫ్రంట్ లేదా ప్రాంతీయ పార్టీల కూటమి చక్రం తిప్పే అవకాశం ఉంది. ఒకవేళ ఫలితాలు బీజేపీకి అనుకూలంగా వస్తే, మోదీ నాయకత్వం మరింత బలోపేతం అవుతుం. దేశవ్యాప్తంగా ఒకే దేశం – ఒకే ఎన్నిక వంటి సంస్కరణల వైపు అడుగులు వేగంగా పడతాయి. అలా కాకుండా ప్రతిపక్షాలు మెరుగైన ఫలితాలు సాధిస్తే, కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి కొత్త ఊపిరి అందుతుంది. మొత్తానికి, ఈ ఐదు రాష్ట్రాల ఫలితాలు ఢిల్లీ పీఠంపై పట్టు సాధించే క్రమంలో ఇరు పక్షాలకు దిక్సూచిగా మారనున్నాయి.



# ఐటీ అధికారిపై దాడికి పాల్పడ్డ కండక్టర్ సస్పెండ్

**ముద్ర, హైదరాబాద్ :**
నారాయణఖేడ్ డిపోకు చెందిన ఓ బస్సు కండక్టర్ దేవ్‌సోత్ వసంత్ తనిఖీ అధికారులపై దాడి చేయడాన్ని సంస్థ తీవ్రంగా పరిగణించింది. క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడిన సదరు కండక్టర్‌ను విధుల నుంచి తొలగిస్తూ (సస్పెండ్) ఉత్తర్వులు జారీ చేసినట్లు నారాయణఖేడ్ డిపో మేనేజర్ (DM) సుబ్రహ్మణ్యం వెల్లడించారు. మే 1వ తేదీన మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (MGBS) నుంచి నారాయణఖేడ్ వెళ్తున్న బస్సును రాయికోడ్ సమీపంలో టికెట్ తనిఖీ బృందం (TTI) తనిఖీ చేసింది. ఈ క్రమంలో తనిఖీ అధికారుల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా, కండక్టర్ వసంత్ వారిపై భౌతిక దాడికి దిగారు. ఈ సంఘటనపై రంగంలోకి దిగిన ఆర్టీసీ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. విచారణలో కండక్టర్ తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి అధికారులను భయభ్రాంతులకు గురిచేసి, వారిపై దాడికి పాల్పడినట్లు స్పష్టంగా తేలింది.

ఆర్టీసీ నిబంధనల ప్రకారం విధుల్లో ఉన్న అధికారులపై దాడి చేయడం తీవ్రమైన నేరం కావడంతో, వసంత్‌ను దోషిగా నిర్ధారిస్తూ తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు డీఎం ప్రకటించారు. సంస్థలో క్రమశిక్షణ తప్పినా, అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించినా సహించేది లేదని ఈ చర్య ద్వారా మేనేజ్‌మెంట్ స్పష్టం చేసింది. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సంస్థ ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని అధికారులు ఈ సందర్భంగా గుర్తుచేశారు.



# టీవీకే అద్భుత ప్రదర్శన

## విజయ్‌కు రాహుల్ గాంధీ ఫోన్

**ముద్ర, చెన్నై :**
కేరళ ఓటర్లు నిర్ణయాత్మక తీర్పు అందించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తాను ఇంతకుముందు చెప్పినట్లుగా.. కేరళలో ప్రతిభ, సామర్థ్యాలు ఉన్నాయని.. ఇప్పుడు, ఆ రెండింటినీ సద్వినియోగం చేసుకునే యూడీఎఫ్ ప్రభుత్వం ఏర్పడనుందని తెలిపారు. త్వరలోనే కేరళకు వెళ్తానని 'ఎక్స్' వేదికగా చెప్పారు.

తమిళనాడు ఫలితాల్లో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించిన నేపథ్యంలో.. విజయ్‌కు రాహుల్ గాంధీ ఫోన్ చేసి అభినందించారు. 'టీవీకే అద్భుతమైన ఫలితం సాధించింది. పెరుగుతోన్న యువస్వరం ప్రాధాన్యాన్ని ఈ తీర్పు ప్రతిబింబిస్తోంది. ప్రజల ప్రయోజనాలు కాపాడే విషయంలో ఎప్పుడూ ముందుంటాం' అన్నారు.

కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సత్తా చాటింది. 140 స్థానాలకుగానూ 102 కైవసం చేసుకుంది. దీంతో పదేళ్ల తర్వాత రాష్ట్రంలో మరోసారి అధికారం చేపట్టనుంది. మరోవైపు, తమిళనాడులో మొత్తం 234 స్థానాలు ఉండగా.. టీవీకే ఇప్పటివరకు 100కుపైగా స్థానాల్లో విజయం సాధించింది. పూర్తి ఫలితాలు వెల్లడి కావాల్సి ఉంది.



సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
మంగళవారం 05.05.2026
www.mudranews.in | @mudranews



## పిల్లల పెంపకం :



మీరు ఎలా ఉంటే పిల్లలు అలాగే నేర్చుకుంటారుపిల్లలు మాటలు కంటే ప్రవర్తనను ఎక్కువగా అనుకరిస్తారు.
కాబట్టి తల్లిదండ్రుల జీవనశైలి ఆదర్శంగా ఉండాలి.

## కలెక్టరేట్ వద్ద రైతు ఆత్మహత్యాయత్నం



**ముద్ర, నారాయణపేట:** కలెక్టరేట్ వద్ద సోమవారం ప్రజావాణి సందర్భంగా ఓ రైతు భూ సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన చెంది ప్లాంట్ గ్రోత్ యాసిడ్ లిక్విడ్ తాగేందుకు ప్రయత్నించాడు. దీంతో కలెక్టరేట్ భద్రత భద్రతా సిబ్బంది అప్రమత్తమై ప్రాణహాని జరగకుండా జాగ్రత్త పడ్డారు. దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామానికి చెందిన కనకప్ప (65)కు చెందిన కొంత భూమి తన సోదరుని భార్య కబ్జాలో ఉందని ఆరోపించాడు. ఈ విషయంపై చాలా రోజుల నుంచి దామరగిద్ద తహసీల్దార్ కార్యాలయం, కలెక్టరేట్ లో పలుమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని ఆరోపిస్తూ ప్రజావాణి రోజు మనస్థాపంతో విషపూరిత రసాయనం తాగేందుకు ప్రయత్నించాడు. అయితే కనకప్ప ఆరోపణ చేస్తున్న టి.హనుమమ్మ కుటుంబ సభ్యులు సైతం కలెక్టరేట్ లో సోమవారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. అధికారులను బెదిరించి అక్రమంగా భూమి తమపేరు మీద ఎక్కించుకోవాలన్న దురుద్దేశంతో ఆత్మహత్యాయత్నం నాటకం ఆడారని ఆరోపించారు. తన తండ్రికి మందు డబ్బా చేతికిచ్చి తాగు అని చెప్పి సొంత కొడుకులు వీడియో తీసి మండల రెవెన్యూ అధికారులను బద్నాం చేసే కుట్ర లో భాగమే ఈ సంఘటన అని ఆరోపించారు. కాగ భూమి సమస్య కోర్టులో కొనసాగుతుందని తెలిపారు.

# దేశ విభజన వాదులకు గుణపాఠం

- దక్షిణాదికి అన్యాయమంటూ గగ్గోలు పెట్టిన స్టాలిన్, రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పారు
- బీజేపీ కార్యకర్తల పోరాటాలు, త్యాగాల వల్లే బెంగాల్ లో అధికారం
- బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తే తప్పేముంది?
- బెంగాల్ ప్రజలు టీఎంసీ చెంప చెళ్లు మన్పించేలా తీర్పునిచ్చారు
- కరీంనగర్ ఘటనకు బాధ్యత వహిస్తూ నేను రాజీనామా చేయాలనడం పెద్ద జోక్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**ముద్ర, కరీంనగర్:** ఉత్తరాది, దక్షిణాది అని పదేపదే మాట్లాడుతూ దేశాన్ని విభజించాలని కుట్రలు చేసిన వాళ్లకు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు తగిన గుణపాఠం చెప్పాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ముఖ్యంగా దక్షిణాదికి అన్యాయం జరుగుతోందంటూ గగ్గోలు పెట్టిన తమిళనాడు సీఎం స్టాలిన్తోపాటు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. బీజేపీ కార్యకర్తల పోరాటాలు, త్యాగాలవల్లే బెంగాల్ లో అధికారం దక్కిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రంలోనూ అధికారంలోకి వచ్చే పరిస్థితులు లేవని, కాంగ్రెస్ ముక్త్ భారత్ కల నెరవేరబోతోందన్నారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ బోయినిపల్లి ప్రవీణ్ రావుతో కలిసి కరీంనగర్ లోని వెంకటాద్రి, రేనే ఆసుపత్రులకు వెళ్లిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పీఎంజే జువెలర్స్ దోపిడీ ఘటనలో గాయపడ్డ బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను ఆరా తీశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ లో ఆదివారం జరిగిన జువెలరీ షాపు ఘటన గాయపడ్డ వారికి, ఆందోళనలో ఉన్న వారిని ఓదార్చడం మానవత్వం ఉన్నవాళ్లు చేసే పని. కానీ బీఆర్ఎసోళ్లు మాట్లాడిన తీరు సిగ్గు చేటన్నారు. ఈ ఘటనకు బాధ్యత వహించి తాను రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నాయకులు చెప్పడం చూస్తుంటే జనం నవ్వుకుంటున్నారు. దేశంలో శాంతి భద్రతల అంశం రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోనిది. ఆ మాత్రం కూడా తెలియని వాళ్లను ఎమ్మెల్యేగా ఎన్నుకున్న హుజూరాబాద్ ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ దేశాన్ని విభజించాలని కుట్రలు చేసిన వాళ్లకు 5 రాష్ట్రాల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఈ విభజన వాదాన్ని తెరపైకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి, స్టాలిన్ లకు ప్రజలు బుద్ధిచెప్పారన్నారు. రేవంత్ రెడ్డికి ఎప్పుడెప్పుడు రాహుల్ గాంధీ స్థానాన్ని ఆక్రమించాలా? అని ఎదురు చూస్తున్నారని, రాహుల్ గాంధీకి తెలివి లేదని, తనకే ఎక్కువ ఉందనే భావనలో ఉన్నారని ఎద్దేవా చేశారు. దేశంలో కాంగ్రెస్ ఇకపై ఎక్కడా అధికారంలోకి వచ్చే అవకాశమే లేదన్నారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యాన్ని త్వరలోనే చేరుకుంటామన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం ఖాయమని అన్నారు. బెంగాల్ లో మమతా బెనర్జీ ప్రభుత్వ దాడులను తట్టుకుని పోరాడి విజయం సాధించారన్నారు. బెంగాల్ లో అధికారంలోకి వస్తే కేంద్రంలో ఓడిపోతుందనే ప్రచారం కూడా సరికాదన్నారు. దేశంలో మోదీ తప్ప ప్రత్యామ్నాయ నాయకుడు ఎవరూ లేరని ప్రజలకు తెలుసన్నారు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా బెంగాల్ లో చొరబడి ఓట్లు తీసుకుని ఓట్లేస్తే చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు. అక్రమ చొరబాటుదారుల చెంప చెళ్లుమన్పించేలా బెంగాల్ ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు.

## కాంట్రాక్టర్లకు ప్రభుత్వం అండగా నిలవాలి




**ముద్ర, హనుమకొండ:** దేశాభివృద్ధిలో కాంట్రాక్టర్లది కీలకపాత్ర అని, వారికి ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందని రవీంద్ర త్యాగి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపుల్లో చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. హనుమకొండ జిల్లా మడికొండలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బీఏఐ) వరంగల్ చాప్టర్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమంతో పాటు జాతీయ ఉపాధ్యక్షుడు వేముల సత్యమూర్తి సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గుండు సుధారాణి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, జంగా రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, వన్నాల శ్రీరాములు, మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, బీఏఐ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వరంగల్ చాప్టర్ చైర్మన్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, త్వరలోనే బీఏఐ ప్రతినిధి బృందానికి సీఎం అపాయింట్‌మెంట్ కల్పిస్తానని హామీ ఇచ్చారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ మౌలిక వసతుల అభివృద్ధిలో బిల్డర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. బీఏఐకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ నగర అభివృద్ధిలో బిల్డర్ల పాత్ర అనిర్వచనీయమన్నారు. సత్యమూర్తి జీవితం యువతకు ఆదర్శమని కొనియాడారు. ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ వేముల సత్యమూర్తి తనకు ఆదర్శమని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ సత్యమూర్తి తనకు కాంట్రాక్టింగ్‌లో మార్గదర్శకుడిగా నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో వేముల సత్యమూర్తి–వాణి దంపతులను ఘనంగా సత్కరించారు. బిల్డర్లు, కాంట్రాక్టర్లు, సత్యమూర్తి బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ధాన్యం దళారుల పాలు చేయాలని చూస్తున్నారు

- ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్



**ముద్ర, సంగారెడ్డి:** రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారుల పాలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ధాన్యం కొనుగోలు చేయవద్దని ఈ ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతును చచ్చే వరకు వేధిస్తోందని ఆయన మండిపడ్డారు. రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని స్పష్టం చేశారు. అవసరం అయితే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. మోసపూరిత ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని హెచ్చరించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు. శనగ పంట వచ్చి నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు సరిగా ఇవ్వలేదన్నారు. అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వంలోని నేతలు పచ్చి మోసం చేశారని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లు నత్తనదకన సాగడానికి కారణం సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం అని ధాన్యం కొనుగోళ్లు ఎలా జరుగుతున్నాయో తెలుసుకోవడానికి సీఎం, మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా? అని ప్రశ్నించారు. సీఎంకు భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదన్నారు. రాష్ట్రంలో ఏ పంట కూడా సరిగ్గా కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. 95 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉండగా.. కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించ లేదన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో 11సార్లు రైతు బంధు వేశారని గుర్తు చేశారు.

## మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

- టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్

**ముద్ర, తెలంగాణ బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని కనుగుట్టలో ప్రమాదవశాత్తు వంద ఎకరాలకు పైగా మొక్కజొన్న పంట దహనం అవడంపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. పంట దహనమై నష్టపోయిన రైతులతో ఆమె సోమవారం హైదరాబాద్ నుంచి ఫోన్ లో మాట్లాడి ఓదార్చారు. పంట నష్టపోయిన రైతులు ధైర్యంగా ఉండాలని చెప్పారు. పంట నష్టం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేలా ఒత్తిడి చేస్తామని ధైర్యం చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మొక్కజొన్న పంట దహనమై నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించాలని ఈ సందర్భంగా కవిత కోరారు. పంటనష్టం అంచనా వేసి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, టీఆర్ఎస్ నాయకులు బానోత్ మౌనికతో కలిసి ఆమె బాధిత రైతులతో మాట్లాడారు.

# జగిత్యాల - కరీంనగర్ రహదారిపై అన్నదాతల ఆందోళన

- ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్
- ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి
- పోలీసులకు, రైతులకు మధ్య తోపులాట



**ముద్ర ప్రతినిధి, జగిత్యాల:** వరి ధాన్యం కొనుగోల్లను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జగిత్యాల జిల్లా పూడూర్ చౌరస్తాలో అన్నదాతల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నా వల్ల జగిత్యాల– కరీంనగర్ ప్రధాన రహదారిపై ఇరువైపుల వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, BRS పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి రైతులతో ధర్నాలో పాల్గొని తన సంఘీభావాన్ని ప్రకటించడంతో పాటు ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ మేరకు పోలీసులు వచ్చి రైతులతో పాటు జీవన్ రెడ్డి ని అక్కడి నుంచి తరలించే ప్రయత్నంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులకు, రైతులకు మధ్య తోపు లాట జరిగింది. చివరకు వారిని అక్కడినుంచి తరలించి ధర్నా విరమింప జేశారు. ఈ సందర్భంగా రైతు ప్రభుత్వం అని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని, ఫోర్త్ సిటీ ఎక్కడ పోదని ముందు మీ వైఖరి మార్చుకోని రైతుల సమస్యలపైన దృష్టి సాధించాలని సూచించారు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లు వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యూడీఎఫ్ కూటమి విజయం అసాధారణం

- కేరళం ఫలితాలపై సీఎం రేవంత్ రెడ్డి



**ముద్ర, తెలంగాణ బ్యూరో :** కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో అసాధారణమైన, కఠోరమైన స్ఫూర్తిదాయకరమైన విజయం సాధించిన యూడీఎఫ్ కూటమి నాయకులు, కార్యకర్తలను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ చారిత్రాత్మక విజయానికి నాయకత్వం వహించిన రాహుల్ గాంధీ, ఖర్గే, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, దీపాదాస్ మున్షిలకు పార్టీ, కేడర్ తో కలిసి అభినందనలు తెలిపారు. ప్రచారం సందర్భంగా తనపై ప్రేమ కురిపించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు సోమవారం ఎక్స్ వేదికగా తెలిపారు. కేరళ, దశాబ్దంపాటు నిరాశ, ద్రోహం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో గొప్ప భవిష్యత్ అందించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

## రిటైర్మెంట్ బకాయిలు ఏకమొత్తంలో చెల్లించాలి

**ముద్ర, హైదరాబాద్:** రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన రిటైర్మెంట్ బకాయిలు వెంటనే ఏకమొత్తంగా చెల్లించాలని పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి రఘునందన్ డిమాండ్ చేశారు. వంద రోజుల్లో చెల్లిస్తామని ప్రభు త్వంపై పెన్షనర్లలో నమ్మకం లేకపోవడం విచారకరమన్నారు. బకాయిలు ఆలస్యమవడంతో ఇప్పటికే పెన్షనర్లు ఆర్థిక, మానసిక ఒత్తిడితో మృతి చెందినట్లు తెలిపారు. హెల్త్ కార్డుల జారీ విషయం లోనూ మాట తప్పుతోందని విమర్శించారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించాలని కోరారు.




## సీఎంపై ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఊరుకోం

- బాధ్యత మరచి కేటీఆర్ బలుపు మాటలు
- అవాకులు చెవాకులు మాట్లాడితే ఊరుకోం
- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి



**ముద్ర, కరీంనగర్:** జరిగిన సంఘటన పై భాద్యత గల పదవిలో ఉన్న కేటీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలే గాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఇష్టారాజ్యంగా మాట్లడమేంటని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.స్థానిక ఆర్అండ్ బి గెస్ట్ లో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ తో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జువెల్లరీ షాపులో దొంగతనం జరుగుతేదాన్ని రాజకీయం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని బిఆర్ఎస్ నాయకులు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని కేటీఆర్ బలుపు మాటలు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.దోషులను తప్పకుండా పట్టుకొని శిక్షిస్తామని గత బిఆర్ఎస్ పాలనలో ఎం జరిగిందో ప్రజలకు తెలుసని అవన్నీ చెప్పడానికి ఇది సమయం కాదని చెప్పుతలేమని మంథని లో వామన్ రావు మరియు అతని భార్యను నడిరోడ్డుపై కత్తులతో నరికి చంపినప్పుడు మేము మీలాగా రాజకీయం చేయలేదని దోషులను శిక్షించాలని అన్నామని అదికూడా మీకు చేతకాలేదని మండిపడ్డారు. ఈ విలేకరుల సమావేశంలో వూట్కూరి వెంకట రమణ రెడ్డి, మోరపల్లి రమణరెడ్డి, పులి కృష్ణా, తిరుపతి రెడ్డి, కొరివి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
www.mudranews.in
@mudranews
mudratv
05.05.2026
మంగళవారం



# మార్పు కోరుకున్న ప్రజలు



నేడు వెలువడిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు భారత రాజకీయ యవనికపై ఒక పెను విప్లవాన్ని ఆవిష్కరించాయి. "ప్రజలు ఎవరికీ బానిసలు కారు... పాలనలో పారదర్శకత లేకపోతే ఎంతటి సామ్రాజ్యాలనైనా మట్టి కరిపిస్తాం" అని ఓటరు దేవుడు తన తీర్పుతో గర్జించాడు. ఈ ఫలితాలు కేవలం అంకెల గారడీ కాదు, ఇది వ్యవస్థలపై సామాన్యుడు చేసిన తిరుగుబాటు. దశాబ్దాలుగా పాతుకుపోయిన వారసత్వ కోటలు కుప్పకూలడం చూస్తుంటే, భారత రాజకీయాల్లో ఒక 'నవశకం' ఆరంభమైందని స్పష్టమవుతోంది.

**ద్రవిడ గడ్డపై 'స్టాలిన్' అహంకారానికి చెక్ – విజయ్ ప్రభంజనం!**

తమిళనాడులో వెలువడిన తీర్పు ఒక రాజకీయ భూకంపం. అరశతాబ్ద కాలంగా డీఎంకే, ఏఐఏడీఎంకేల చుట్టూనే తిరుగుతున్న తమిళ రాజకీయం, నేడు ఆ గీతను శాశ్వతంగా చెరిపేసింది. ప్రముఖ నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' సాధించిన విజయం ఒక అద్భుతం. ఇది కేవలం విజయ్ అనే వ్యక్తి సాధించిన గెలుపు కాదు, దశాబ్దాల కుటుంబ పాలనపై తమిళ ప్రజలు పెంచుకున్న తీవ్ర ఆక్రోశం. ముఖ్యమంత్రి స్టాలిన్ వంటి ఉద్దండులే సొంత నియోజకవర్గాల్లో వెనుకబడటం దేనికి సంకేతం? ప్రజలు 'మార్పు' అనే ఆయుధాన్ని ఎంత నిశ్శబ్దంగా, ఎంత బలంగా ప్రయోగించారో ఈ ఫలితాలే నిదర్శనం. వారసత్వ రాజకీయాల ముసుగులో సాగుతున్న అహంకార పాలనకు తమిళ తంబీలు చరమగీతం పాడారు.

**బెంగాల్ కోట బద్దలు – 'దీదీ' నిరంకుశత్వానికి ఓటరు చరమగీతం!**

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో 'మమతా బెనర్జీ' ఏకఛత్రాధిపత్యానికి ప్రజలు ముగింపు పలికారు. పదిహేనేళ్లుగా ఎదురులేకుండా సాగుతున్న తృణమూల్ పాలనను కాదని, ప్రజలు బీజేపీకి పట్టం కట్టడం దేశ రాజకీయాల్లోనే ఒక పెద్ద మలుపు. బీజేపీ దాదాపు 200 స్థానాల దిశగా దూసుకుపోవడం చూస్తుంటే, బెంగాల్ ప్రజలు హింసాత్మక రాజకీయాలను, అవినీతి అక్రమాలను ఎంతగా ఏవగించుకున్నారో అర్థమవుతోంది. "మా మట్టిలో మార్పు రావాలి" అనే బెంగాలీ ప్రజల నినాదం నేడు ఓట్ల రూపంలో ప్రభంజనమైంది. ఇది కేవలం ఒక పార్టీ గెలుపు కాదు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సామాన్య ఓటరు సాధించిన విజయం.

**ప్రాంతీయ పార్టీల గుండెల్లో రైళ్లు!**

బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలలో బీజేపీ సాధించిన విజయాలు రాబోయే సార్వత్రిక ఎన్నికలకు బలమైన పునాది వేశాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో కూడా బీజేపీ తన ఉనికిని చాటుకోవడం, ప్రాంతీయ పార్టీల మనుగడను ప్రశ్నార్థకం చేస్తోంది. తెలంగాణలో కూడా బీజేపీ ఈ ఫలితాల నుండి కొత్త ఉత్సాహాన్ని పొందుతుంది. ప్రజలు ఇప్పుడు సిద్ధాంతాల కంటే కూడా సమర్థవంతమైన పాలనను, అవినీతి రహిత వ్యవస్థను కోరుకుంటున్నారు. పాలనలో విఫలమైతే, ఓటరు ఎంతటి బలమైన నాయకుడినైనా ఇంటికి పంపుతారని ఈ రోజు ఫలితాలు మరోసారి చాటిచెప్పాయి.

**ప్రజాస్వామ్యం గెలిచింది!**

నేటి తీర్పు ఒక స్పష్టమైన హెచ్చరిక. ప్రజలు అనామకులు కాదు, వారు నిశ్శబ్ద విప్లవకారులు. మార్పును కోరుకుంటున్న ప్రజల నాడిని పట్టుకున్న వాడే అసలైన విజేత. పాత పద్ధతులతో, వారసత్వ ముసుగులో కాలం గడిపేస్తామంటే ఓటరు చరిత్రను తుడిచేయడానికి వెనుకాడడని ఈ రోజు ఫలితాలు మరోసారి నిరూపించాయి. గెలిచిన వారికి ఇది బాధ్యతను పెంచే విజయమైతే, ఓడిన వారికి ఇది ఆత్మపరిశీలన సమయం!

**- వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ 9848559863**

## కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు

కృషి మనిషి జీవితాన్ని పూర్తిగా మార్చగల శక్తివంతమైన సాధనం. సాధారణ స్థితి లో ఉన్న వ్యక్తిని కూడా అసాధారణ స్థాయికి తీసుకెళ్లేది కృషే. నిరంతర శ్రమ, పట్టుదల, క్రమశిక్షణతో మనిషి తన లక్ష్యాలను చేరుకోగలడు. మొదట్లో చిన్న మార్పులుగా కనిపించినా, క్రమంగా అవి పెద్ద విజయాలకు మార్గం సుగమం చేస్తాయి.

కృషి చేసే వ్యక్తి అపజయాలను భయపడడు. ప్రతి ఓటమిని ఒక పాఠంగా తీసుకుని మరింత బలంగా ముందుకు సాగుతాడు. ఈ ప్రక్రియలో అతనిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, ధైర్యం వస్తుంది. కష్టపడే మనిషి ఎప్పుడూ నిలబడటాన్ని నేర్చుకుంటాడు. అదే నిజమైన ఎదుగుదల.

కృషి మనలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీస్తుంది. నిరంతర సాధన వల్ల మన సామర్థ్యాలు విస్తరిస్తాయి. మనకు తెలియని శక్తులు బయటపడతాయి. కృషి వల్ల మనం మనల్ని మించిపోవచ్చు. ఇది మన జీవితాన్ని అర్థవంతంగా, విలువైనదిగా మార్చుతుంది.

కృషి లేకుండా విజయాన్ని ఆశించడం వ్యర్థం. అదృష్టం కూడా కృషి చేసే వారిని మాత్రమే ఆదరిస్తుంది. ప్రతి రోజు కొంచెం ముందుకు సాగడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, పనిపై అంకితభావం కలిగి ఉండడం చాలా ముఖ్యం. ఈ అలవాట్లు మన జీవితాన్ని క్రమబద్ధంగా చేస్తాయి.

కృషి మనకు ఓర్పు, సహనం నేర్పుతుంది. వెంటనే ఫలితం రాకపోయినా నిరుత్సాహపడకుండా కొనసాగడం నేర్పుతుంది. సమయం పట్టినా, పట్టుదలతో చేసిన కృషి తప్పకుండా ఫలిస్తుంది. ఇది గొప్ప లక్షణం.

కృషి చేసే వారు ఎప్పుడూ నేర్చుకుంటూనే ఉంటారు. కొత్త విషయాలను తెలుసుకోవడంలో ఆసక్తి చూపుతారు. జ్ఞానం పెరుగుతుంది. అదే వారి ఎదుగుదలకు బలం అవుతుంది. కృషి ద్వారా వినయం, మంచి ఆలోచనలు, సృజనాత్మకత పెరుగుతాయి. సమస్యలను అవకాశాలుగా చూసే దృక్పథం ఏర్పడుతుంది.

కృషి మనిషిని నిజంగా ఋషి స్థాయికి తీసుకెళ్తుంది. అతని జీవితం ఇతరులకు మార్గదర్శకంగా మారుతుంది. కృషి ఉంటే ఏదైనా సాధ్యమే అనే గొప్ప సత్యాన్ని ఇది మనకు తెలియజేస్తుంది.

## నటుడు సంకల్పిస్తే చరిత్రను తిరగరాయగలడు :బాలయ్య

ముద్ర, హైదరాబాద్ : తమిళనాడులో నటుడు రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించగలడని గతంలో ఎం.జి. రామచంద్రన్ నిరూపించగా, తెలుగునాట నందమూరి తారక రామారావు అదే చరిత్రను సృష్టించారని ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు.తాజాగా తమిళనాడులో నటుడు విజయ్ రాజకీయ రంగ ప్రవేశంతో అదే ప్రభంజనాన్ని మళ్లీ గుర్తు చేశారని ఆయన పేర్కొన్నారు. తమిళ ప్రజలు విజయ్‌పై ఉంచిన ఆశలు నెరవేర్చే దిశగా ఆయన ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఇక పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరిలో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ మరియు ఎన్డీయే కూటమి పార్టీలకు బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల నాయకత్వంలోనే నూతన భారత నిర్మాణం సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ మేరకు బాలకృష్ణ విడుదల చేసిన ప్రకటనలో పై వ్యాఖ్యలు చేశారు.




**ఏపీలో ప్రొడెక్టు పర్ఫెక్షన్ క్లస్టర్లపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష**

# గ్లోబల్ బ్రాండ్లుగా స్థానిక ఉత్పత్తులు

ముద్ర, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తయారయ్యే ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్లుగా ఎదిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పారిశ్రామిక క్లస్టర్లకు రోడ్డు, రైల్, పోర్టు కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీ సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో సోమవారం ప్రొడెక్టు పర్ఫెక్షన్ క్లస్టర్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా విశాఖ ఎకనామిక్ రీజియన్, అమరావతి ఎకనామిక్ రీజియన్, తిరుపతి ఎకనామిక్ రీజియన్ ప్రాంతాల్లో అభివృద్ధి చేయనున్న పారిశ్రామిక క్లస్టర్లపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన పథకం( భవ్య పథకం) కింద చేపట్టనున్న పారిశ్రామిక పార్కులు, కెమికల్ పార్కుల అభివృద్ధి పై సీఎం చర్చించారు. 2026-27లో ఏర్పాటు కానున్న రేర్ ఎర్త్ మినరల్ పార్క్ ఈస్ట్ కోస్ట్ ఇండస్ట్రియల్ కారిడార్, కంటైనర్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ సహా 175 ఎంఎస్ఎంఈ పార్కులను క్లస్టర్ల వారీగా అభివృద్ధి చేసే అంశంపై సమీక్షలో చర్చించారు. పారిశ్రామిక పార్కుల్లో ప్రొడెక్టు పర్ఫెక్షన్ తో పాటు లాజిస్టిక్స్ ను కూడా అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. నీరు, విద్యుత్, కోల్డ్ చైన్, వేర్ హౌసింగ్ లాంటి మౌలిక సదుపాయాలు ఈ లాజిస్టిక్స్ పార్కులకు అనుసంధానమయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేకించి రవాణా వ్యయం తగ్గితే ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక క్లస్టర్లకు రైల్, రోడ్, పోర్టు కనెక్టివిటీ జరిగేలా లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ మ్యాపింగ్ జరగాలని సూచనలు చేశారు.

ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ల అభివృద్ధి

స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులకు నాణ్యత పెరిగితేనే గ్లోబల్ స్థాయికి చేరుతాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉత్పత్తులకు స్థానికంగా, ప్రాంతీయంగా, దేశ, విదేశీ మార్కెట్లకు చేరేలా చూడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎంఎస్ఎంఈ లోని ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో తయారయ్యేలా ప్రోత్సాహం కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. పారిశ్రామిక క్లస్టర్లలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను ఏర్పాటు చేయటం ద్వారా రైతులకూ ప్రయోజనం కల్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన భవ్య పథకం ద్వారా రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో రసాయనాల తయారీ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. పరిశ్రమలు- మౌలిక సదుపాయాలు- పర్యాటకం అనే విధానంలో ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రతీ జిల్లాలోనూ ఓ మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున కలుగుతాయన్నారు. ప్రతీ పారిశ్రామిక క్లస్టర్ వద్దా ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా ఏపీ ఎంఎస్ఎంఈల స్థాపనలో అగ్రస్థానంలో ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్ జరగాలన్నారు. నైపుణ్యాభివృద్ధి కోసం యూనివర్సిటీల్లోనూ కోర్సులను హైబ్రీడ్ విధానంలో అందించే ఆలోచన చేయాలన్నారు. సమీక్షకు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ సాయి ప్రసాద్, పరిశ్రమలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలు, అటవీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు

**ఇప్పటివరకు14.80 లక్షల మెట్రిక్ టన్నుల పై చిలుకు కొనుగోళ్లు**

**-మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**



ముద్ర హైదరాబాద్ : రాష్ట్రంలో అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా 14.80 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. రైతుల ఖాతాల్లో రూ.2001.96 కోట్లను జమ చేసినట్లు వెల్లడించారు.రాబోయే రోజుల్లో భారీగా ధాన్యం రాక ఉండటంతో కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని, ముఖ్యంగా నల్లగొండ, నిజామాబాద్ జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అకాల వర్షాల వల్ల సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో కొంత ధాన్యం తడిసినట్లు సమాచారం వచ్చిందని, దానిని వెంటనే రైస్ మిల్లులకు తరలించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్‌లు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అకాల వర్షాల ప్రభావం రైతులపై పడకుండా ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.

## ఐపీఎల్ టికెట్ల దందా.. ఉప్పల్‌లో ముఠా అరెస్ట్

**మల్కాజిగిరి ముద్ర :** ఉప్పల్‌లో ఐపీఎల్ టికెట్ల బ్లాక్ మార్కెట్ వ్యవహారం బయటపడింది. ప్రముఖుల పేర్లతో ఫోర్జరీ చేసి వీవీఐపీ కోటా టికెట్లు పొందుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. మంత్రులు, జడ్జీలు, గవర్నర్ల పేర్లను దుర్వినియోగం చేసిన ఈ ఘటన సంచలనం రేపింది. మే 3న రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు పార్కింగ్ ప్రాంతంలో టికెట్లను అక్రమంగా విక్రయిస్తున్నారనే సమాచారం అందింది. వెంటనే ఎస్ఐ ఏ. మాధవరెడ్డి బృందం అక్కడికి చేరుకుని అనుమానాస్పదంగా ఉన్న మహీంద్రా థార్ వాహనాన్ని తనిఖీ చేసింది. దర్యాప్తులో నిందితులు గూగుల్ ద్వారా ప్రముఖుల అధికారిక లెటర్ హెడ్‌లను డౌన్‌లోడ్ చేసి, వాటిపై మంత్రులు, జడ్జీలు, గవర్నర్ల సంతకాలను నకిలీగా సృష్టించినట్లు తేలింది. ఆ లేఖలను హైదరాబాద్, తమిళనాడు, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్లకు సమర్పించి వీవీఐపీ కోటాలో ఖరీదైన కాంప్లిమెంటరీ టికెట్లు పొందారు. అనంతరం వాటిని అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమంగా లాభాలు పొందుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో గట్టమనేని అశోక్, కంకనాల దినేష్, సింగమనేని వేణుమాధవ్‌లను అరెస్ట్ చేశారు. వీరిలో ఒకరు రియల్ ఎస్టేట్ వ్యాపారి కాగా, ఇద్దరు ప్రైవేట్ ఉద్యోగులు. ముగ్గురూ ప్రకాశం జిల్లా పల్కూరు గ్రామానికి చెందినవారని పోలీసులు తెలిపారు.

## జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం

**ముద్ర, తెలంగాణ బ్యూరో :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ నెల 15 వరకు పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. జవహర్ నగర్ డంపింగ్ జేఏసీ సభ్యులు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ నేతృత్వంలో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి సమస్య ను వివరించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మల్కాజిగిరి ఎంపీ ఈటేల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, ముప్పు రామారావు, శంకర్ నారాయణ, పద్మచారి, ఎనుగు సంజీవరెడ్డి, మారం సమ్మిరెడ్డి, గావిని స్వర్ణ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా ఒక అత్యుత్తమ విద్య శిక్షణా సంస్థ

**జి. రామేశ్వర్ రావు**




ముద్ర, హైదరాబాద్ : హైదరాబాద్‌లోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా దేశంలో పేరొందిన అత్యుత్తమ శిక్షణగా నిలుస్తోందని ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సాంకేతిక సంస్థలు తమ ఇంజనీరింగ్ సిబ్బందికి అధునాతన శిక్షణ కోసం ఈ ఎంపిక చేసుకోవడం గర్వకారణమన్నారు.సోమవారం ఎస్కీ కన్వెన్షన్ సెంటర్‌లో సివిల్, ట్రాన్స్‌పోర్టేషన్, మేనేజ్‌మెంట్, టెక్నాలజీ, పవర్ & ఎనర్జీ విభాగాల శిక్షణ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఇంజనీర్లకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో మేనేజిమెంట్ టెక్నాలజీ హెడ్ డాక్టర్ యూ. జ్యోతి, క్వాలిటీ అండ్ ప్రొడెక్టివిటీ హెడ్ ఈ. రామ్ కిషోర్, పవర్ అండ్ ఎనర్జీ ఇంచార్జ్ డాక్టర్ విద్యాసాగర్ లతో పాటుగా సీనియర్ ఫ్యాకల్టీలుగా రెహాబ్ టెక్నాలజీస్ సీఈఓ డాక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, హిందూస్తాన్ అకాడమీ కౌన్సిల్ ఆఫ్ లా మేనేజింగ్ పార్టనర్, లేబర్ లాస్, ఇండస్ట్రియల్ రిలేషన్స్ నిపుణులు పాల్గొన్నారు.

## దాసరి నారాయణరావుకు నివాళి

ముద్ర ప్రతినిధి, హైదరాబాద్: తెలుగు సినీ పరిశ్రమకు దిక్సూచి లాంటి ప్రముఖ దర్శకుడు, రచయిత, నటుడు డాక్టర్ దాసరి నారాయణరావు గారి జయంతి సందర్భంగా చిత్రపురి కాలనీలో ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో చిత్రపురి కాలనీ మాజీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్, మాజీ కార్యదర్శి పి.ఎస్.ఎన్. దొరై, మాజీ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొని దాసరి నారాయణరావు గారి విగ్రహానికి పుష్పమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.



# వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

**-'టీజీ ఆర్గానిక్స్' మొబైల్ యాప్ ఆవిష్కరణలో మంత్రి తుమ్మల**

**- కాంగ్రెస్ పాలనలో మరిన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలు**

**- ఆధునిక విప్లవాత్మక విధానాలు అమలు చేస్తున్నాం**

**- సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సాహం**

**- రైతులు-వినియోగదారుల మధ్య ప్రత్యక్ష సంబంధంపై ఫోకస్**

**ముద్ర, వికారాబాద్ :**

వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించిన రైతు వారోత్సవాల్లో రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 'టీజీ ఆర్గానిక్స్' మొబైల్ యాప్‌ను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని, మరిన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఈ యాప్‌ను ప్రవేశపెట్టామని, ధృవీకరించిన రైతుల ఉత్పత్తులే అందుబాటులో ఉంటాయని చెప్పారు.ఈ యాప్ ద్వారా మధ్యవర్తులు లేకుండా రైతుల నుంచి నేరుగా కూరగాయలు, పండ్లు, ధాన్యాలు కొనుగోలు చేయవచ్చని, 50 కిలోమీటర్ల పరిధిలో ఉన్న రైతులను వినియోగదారులు గుర్తించవచ్చని వివరించారు. దీంతో రైతులకు సరైన ధర లభిస్తుందని అన్నారు. తాండూరులో కంది బోర్డు ఏర్పాటు కోసం కృషి చేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం పండుగగా మారిందని, సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తామని చెప్పారు. అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు, డ్రోన్ల ద్వారా మందుల పిచికారీపై శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్, పండ్ల తోటలకు సబ్సిడీలు, రైతు కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత, తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారసింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.




# నీటి సరఫరాకు జిల్లాకు రూ.1 కోటి

**సులభతరంగా వాహన రిజిస్ట్రేషన్లు**

**అదనపు వాహన రిజిస్ట్రేషన్ అథారిటీగా వాహన డీలర్లు**

**ప్రభుత్వ సేవల్లో ఏఐ వినియోగంపై సలహా మండలి**

**వివిధ శాఖలపై ఆర్టీజీఎస్ నుంచి సీఎం చంద్రబాబు సమీక్ష**



**ముద్ర, అమరావతి :** ముద్ర, అమరావతి : రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా కోసం జిల్లా కలెక్టర్లకు రూ.1 కోటి చొప్పున నిధులు విడుదల చేయాలని సీఎస్‌ను ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడంతో పాటు పనిచేయని బోర్లను వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు.

రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేయడానికి వాహన డీలర్లను అదనపు రిజిస్ట్రేషన్ అథారిటీగా గుర్తించేందుకు సీఎం ఆమోదం తెలిపారు. దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి 24 గంటల్లో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించిన సీఎం, ప్రభుత్వ సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని పెంచేందుకు నిపుణులతో కూడిన సలహా మండలి ఏర్పాటు చేయాలని సూచించారు.

వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు వడదెబ్బ నుంచి రక్షణ కల్పించేందుకు మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు స్వచ్ఛంధ సంస్థల సహకారం కూడా తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే అవేర్ సాంకేతికతను ఉపయోగించి ప్రజలకు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. మైనింగ్ కార్యకలాపాల్లో డ్రోన్ సాంకేతికత వినియోగాన్ని పెంచేందుకు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేసి ఏపీలో అమలు చేయాలని సూచించారు.


ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు అత్యవసర సేవలు మినహా మిగతా అన్ని సేవలను ఆన్‌లైన్‌లోకి తీసుకురావాలని సీఎం స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా మమేకం కావడానికి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, సీనియర్ అధికారులు, హెచ్ఓడీలు, జిల్లా కలెక్టర్లు నిర్దిష్ట రోజులు ప్రజల మధ్య ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం కాల్ సెంటర్ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. రైతులకు పంటల ధరల విషయంలో ఇబ్బందులు లేకుండా మార్కెట్‌ను నిరంతరం విశ్లేషించి తగిన చర్యలు తీసుకోవాలని కూడా సీఎం ఆదేశించారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
మంగళవారం 05-05-2026
www.mudranews.in | @mudranews

5
దక్షిణ తెలంగాణ
హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్
Hyderabad, Rangareddy, Mahabubnagar

### పిల్లల పెంపకం
ప్రేమ అంటే వినడం కూడా

పిల్లలతో మాట్లాడటం మాత్రమే కాదు, వారు చెప్పేది శ్రద్ధగా వినడం కూడా ప్రేమలో భాగమే.



# నిర్మాణ కార్మికుల పిల్లల కోసం వర్క్ సైట్ స్కూల్



ముద్ర, శేరిలింగంపల్లి: వలస నిర్మాణ కార్మికుల పిల్లలకు విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో నార్సింగిలోని రాజపుష్ప లేబర్ క్యాంప్‌లో ప్రత్యేక "వర్క్ సైట్ స్కూల్"ను ప్రారంభించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, సీఎంసీ కమిషనర్ సృజన సంయుక్తంగా ఈ పాఠశాలను ప్రారంభించారు. తెలంగాణ విద్యాశాఖ, మున్సిపల్ శాఖ, రాజపుష్ప ప్రాపర్టీస్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ వలస కార్మికుల శ్రమ రాష్ట్ర అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు. వారి పిల్లలకు రక్షణతో కూడిన విద్య అందించడం సమాజ బాధ్యత అని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్, అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్న భోజనం అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ సంస్థలు, ఎన్జీవోలు కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని చెప్పారు. చిన్నారులు దేశానికి ఆస్తి అని, వారిలో మంచి విలువలు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. లేబర్ క్యాంపుల్లోని పిల్లలు సరైన మార్గదర్శకం లేకపోతే చెడు ప్రభావాలకు లోనయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడీ తరహా కేంద్రాల ద్వారా క్రమశిక్షణ, మంచి ప్రవర్తన నేర్పించాలని సూచించారు. సైబరాబాద్ పరిధిలోని లేబర్ క్యాంపుల్లో ఉన్న చిన్నారులకు విద్య అందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని తక్కువ సమయంలో అమలు చేసిన నార్సింగి ఎస్‌హెచ్ఓ హరికృష్ణా రెడ్డిని అభినందించారు.

సీఎంసీ కమిషనర్ సృజన మాట్లాడుతూ నగరాభివృద్ధి కేవలం మౌలిక వసతులతో మాత్రమే కాకుండా సామాజిక అభివృద్ధితో కూడి ఉండాలని అన్నారు. వలస కార్మికుల పిల్లలకు కనీస హక్కులు, భద్రత కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ వర్క్ సైట్ స్కూల్ శాశ్వతంగా కొనసాగేందుకు సీఎంసీ తరపున కేర్‌టేకర్లను ఏర్పాటు చేసి పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

రాజపుష్ప ఫౌండేషన్ ప్రతినిధి పుష్పలీల మాట్లాడుతూ జార్ఖండ్, ఒడిశా, యూపీ, అస్సాం రాష్ట్రాలకు చెందిన 58 మంది పిల్లల కోసం ప్రత్యేక విద్యా సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. విద్యాశాఖ నుంచి ఒకరు, సంస్థ తరపున ఒక మహిళా ఉపాధ్యాయిని నియమించామని చెప్పారు. ఈ తరహా వర్క్ సైట్ స్కూల్ దేశంలోనే తొలిసారి కావచ్చని అభిప్రాయపడ్డారు.

జిల్లా విద్యాశాఖాధికారి సుశీంద్ర రావు మాట్లాడుతూ వలస కార్మికుల పిల్లలకు విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సమగ్ర శిక్షా అభియాన్ కింద లేబర్ క్యాంపుల్లో విద్యా వసతులు కల్పించి, మధ్యాహ్న భోజనం కూడా అందిస్తున్నామని వివరించారు.

ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్ శ్రీనివాస్, కూకట్‌పల్లి ఏడీసీపీ సుదర్శన్, రాజపుష్ప ఎండీ మహేందర్ రెడ్డి, నార్సింగి ఎస్‌హెచ్‌ఓ హరికృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**ముద్ర పెబ్బేరు:** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి మాట్లాడుతూ, అన్నదాతలు ఎవరు కూడా అధైర్య పడరాదని, వారు సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలను కొనుగోలు కేంద్రాలలో విక్రయించవచ్చునని దళారుల మాటలు నమ్మి మోసపోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, సర్పంచ్ సుజాత, సీఈవో శివ, ఆనంద్ రెడ్డి, భీరం రాజశేఖర్ రెడ్డి, రామ్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, రాజశేఖర్ యాదవ్, నిర్వాహకులు మార్ల కురుమూర్తి, శేఖర్ నాయుడు, గోవిందు, రాముడు, పరమేష్, మారుతయ్య తదితరులు పాల్గొన్నారు.

### కల్వకుర్తి నియోజకవర్గంలో..



**నాగర్‌కర్నూల్, ముద్ర ప్రతినిధి:** కల్వకుర్తి నియోజకవర్గం చారకొండ మండలం జూపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదిక వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వెల్దండ గేటు వద్ద ఏర్పాటు చేసిన వే బ్రిడ్జ్ యంత్రాన్ని ప్రారంభించి, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో జరుగుతున్న రైతు వారోత్సవాల సందర్భంగా సాయిల్ సంరక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై రైతులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో చారకొండ, వెల్దండ మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## అదనపు వసూళ్లపై ఫిర్యాదు చేయండి..

### - మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి



**నాగర్‌కర్నూల్, ముద్ర ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులకు మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి పలు సూచనలు జారీ చేశారు. తై బజార్ వసూళ్లకు సంబంధించి వివిధ రకాల వ్యాపారాలకు నిర్ణయించిన రేట్ల ప్రకారం కాంట్రాక్టర్‌కు మున్సిపాలిటీ నుండి వర్క్ ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. నిర్ణయించిన రేట్లకు మించి అదనంగా వసూలు చేసినట్లయితే మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. మరిన్ని వివరాలు లేదా ఫిర్యాదుల కోసం మున్సిపల్ మేనేజర్ జె. వెంకటయ్యను 94906 02747 లో సంప్రదించాలని తెలిపారు.

## దివ్యాంగురాలికి ఎలక్ట్రిక్ వీల్‌చైర్ అందజేత

**నాగర్‌కర్నూల్, ముద్ర ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి సహకారంతో గౌరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలికి ఎలక్ట్రిక్ వీల్‌చైర్ అందజేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సందరాజు సువర్ణ కుమార్తెకు ఈ వీల్‌చైర్‌ను అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ నాయకుల అరెస్ట్ దురదృష్టకరం

**ముద్ర, తాండూర్:** తాండూర్‌లో బీజేపీ నాయకుల అరెస్టులను ఆ పార్టీ స్థానిక నేతలు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ మంత్రుల పర్యటనను నిరసిస్తూ శాంతియుతంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయాలనుకున్న నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. పోలీసుల చర్యలను తక్షణమే నిలిపివేసి అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## రాత్రి వేళ గర్భిణికి రక్తదానం

**నాగర్ కర్నూల్, ముద్రప్రతినిధి:** రాత్రి వేళ గర్భిణికి రక్తదానం చేసి తల్లీబిడ్డల ప్రాణాలను కాపాడిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లా కేంద్రానికి చెందిన మానస అనే గర్భిణీ డెలివరీ కోసం హాస్పిటల్‌లో చేరగా అత్యవసరంగా బి నెగటివ్ రక్తం అవసరమైంది. రక్తం బ్లడ్ బ్యాంక్‌లలో అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ గోపాలపేట మండల అధ్యక్షుడు వాజీద్‌కు తెలిపారు. ఆయన వెంటనే స్పందించి రాత్రి 11 గంటలకు ఆసుపత్రికి చేరుకొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు, ఫౌండేషన్ సభ్యులు, కుటుంబ సభ్యులు, డాక్టర్స్ రక్తాన్ని 32వ సారి దానం చేసిన వాజీద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయోత్సవ సంబరాలు

**ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్:** పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో బీజేపీ విజయం సాధించిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో పార్టీ నాయకులు ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు.

జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో దేశ భద్రత, ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోందన్నారు. ఆర్టికల్ 370 రద్దు, రామ జన్మభూమి, త్రిపుల్ తలాక్ వంటి నిర్ణయాలతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు

# శాశ్వత పరిష్కారం

### - జేఏసీ నాయకులకు హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి



ముద్ర, మేడ్చల్ జిల్లా ప్రతినిధి: మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం జవహర్‌నగర్ డంపింగ్ జేఏసీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నేతృత్వంలో ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో కలిసి సమస్యలను వివరించారు. వారి సమస్యలు విన్న సీఎం సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ నెల 15లోపు పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అనంతరం మే 15 తర్వాత అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి డంపింగ్ యార్డు సమస్యపై సమగ్ర చర్చ జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డులపై కూడా అఖిలపక్ష సమావేశంలో అభిప్రాయాలు సేకరించనున్నట్లు చెప్పారు.

అదే విధంగా విదేశాల్లో చెత్త నిర్వహణలో అమలు చేస్తున్న శాస్త్రీయ విధానాలను అధ్యయనం చేసేందుకు అవసరమైతే అఖిలపక్ష కమిటీలు, అధికారులతో కూడిన బృందాన్ని విదేశాలకు పంపుతామని సీఎం పేర్కొన్నారు. ఘటకేసర్ రైల్వే వంతెన నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని కూడా ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ ప్రస్తావించగా, వెంటనే వంతెన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, ముప్పు రామారావు, జేఏసీ ప్రతినిధులు శంకర్ నారాయణ, పద్మచారి, ఎనుగు సంజీవరెడ్డి, మారం సమ్మిరెడ్డి, గావిని స్వర్ణ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలి

### - కలెక్టర్ సీహెచ్ ప్రియాంక



ముద్ర, నారాయణపేట: వరి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్నీ బ్యాగులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ఆదేశించారు. కేంద్రాలలో వరి ధాన్యం తడిస్తే సంబంధిత అధికారిదే పూర్తి బాధ్యత అని ఆమె తేల్చి చెప్పారు. మరికల్ మండలం తీలేర్ వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం కలెక్టర్ పరిశీలించారు. కేంద్రానికి ఇంత వరకు ఎంత మంది. రైతులు ఎన్ని బస్తాల ధాన్యం తీసుకువచ్చారని, ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారని సీఈవో ను అడిగి తెలుసుకున్నారు. కొంత మంది రైతులు తమకు గన్ని బస్తాలు ఇవ్వలేదని, కేంద్రంలో గన్ని బస్తాలు ఎక్కువ ఉంచాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని ఆమె సూచించారు.

### ధన్వాడ పీహెచ్ సీ తనిఖీ..

ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని పలు వార్డులను పరిశీలించారు. మందులను చూసి, గడువు తీరిన మందులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. టీకాల గదిని చూశారు. వ్యాక్సినేషన్, ఈఎన్ సీ, ఎన్.సీ. డీ నమోదు గురించి ఆరా తీశారు. ఎంత మంది స్టాఫ్, ఏఎన్ఎంలు ఉన్నారని మెడికల్ ఆఫీసర్ ను ప్రశ్నించారు. కేంద్రంలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని, గత నెలలో నమోదైన గర్భిణుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



ముద్ర, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి: "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, సోమవారం కేటిదొడ్డి మండలంలోని కుచినెర్ల, చింతలకుంట, గువ్వలదిన్నే, ఇర్కిచేడు, కేటి దొడ్డి గ్రామాలలోని రైతు వేదికలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి రాజవర్ధన్ రెడ్డి సాగు భూమి ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, వినియోగదారులు కోరుకునే సన్న రకాల సాగు వంటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆయిల్ పామ్ సాగు చేపట్టడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. అనంతరం రైతులకు మట్టి పరీక్ష ఫలితాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కుర్వ హన్మంతు, ఎమ్మార్వో కరుణాకర్, ఎంపీడీవో రమణరావు, మండల విద్యాధికారి, ఎస్ఐ శ్రీనివాసులు వ్యవసాయ విస్తరణ అధికారులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 35 ఫిర్యాదులు స్వీకరణ

**నాగర్‌కర్నూల్, ముద్ర ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 35 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ అమరేందర్ హాజరై, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్‌తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అమరేందర్ మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును జాప్యం లేకుండా పరిష్కరించాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

### ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

**నాగర్‌కర్నూల్, ముద్ర ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 10 అర్జీలు స్వీకరించగా, వాటిలో భూమికి సంబంధించినవి 5, తగు న్యాయం కోరుతూ వచ్చినవి 5 ఉన్నాయి. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎస్ఐలు, సిఐలతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల స్థితిగతులను తెలుసుకుని, పరిష్కారానికి సూచనలు ఇచ్చారు.

## కొనుగోలు కేంద్రాలపై పర్యవేక్షణ అవసరం

### - కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**ముద్ర, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి:** వరి ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు తరచూ కేంద్రాలను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై హైదరాబాద్ నుంచి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గద్వాల ఐడిఓసీ నుంచి జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమీక్ష అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విజిలెన్స్ అధికారులు కొనుగోలు కేంద్రాలను నిరంతరం సందర్శించి నివేదికలు సమర్పించాలని సూచించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలను ఓపీఎంఎస్‌లో నమోదు చేసి, సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, డీఆర్డీఏ ఏపిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**పిల్లల పెంపకం:**

శిక్షలకు బదులు అవగాహన

పిల్లలు తప్పు చేస్తే కొట్టడం లేదా గట్టిగా అరవడం కాకుండా ఆ తప్పు ఎందుకు చేయకూడదో అర్థం చేయించాలి.



# జ్యువెల్లరీ ఘటనను రాజకీయం చేయొద్దు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**ముద్ర , కరీంనగర్ :** నగరంలోని పీఎంజే జ్యువెల్లరీ షాపులో జరిగిన దోపిడీ ఘటనను రాజకీయ కోణంలో చూడొద్దని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. జ్యువెలరీ షాపులో జరిగిన దోపిడీ ఘటనపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. పోలీసులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. అవసరమైతే మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, దుండగుల కాల్పుల్లో సిబ్బంది గాయపడటం దురదృష్టకరమని పేర్కొన్నారు. పోలీసులకు సమాచారం అందిన వెంటనే ఘటన స్థలానికి చేరుకుని చర్యలు ప్రారంభించారని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ఈ ఘటనను రాజకీయ కోణంలో చూడడం తగదని విమర్శించారు.

మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, ఇలాంటి ఘటనల్లో రాజకీయాలు చేయకుండా బాధితులకు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసు యంత్రాంగం వేగంగా స్పందించి పరిస్థితిని అదుపులోకి తెచ్చిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షణ చేస్తూ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు చెప్పారు. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పోలీసులు క్లూస్ టీమ్‌తో కలిసి దర్యాప్తు వేగంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులపై సమాచారం ఇవ్వాలని కోరారు. పరామర్శించిన వారిలో నాయకులు గుం డాటి శ్రీనివాస్ రెడ్డి, కొరివి అరుణ్ కుమార్, పులి కృష్ణ, కుం భాల రాజు కుమార్, జీడి రమేష్, తదితరులు ఉన్నారు.

## వైద్య సౌకర్యాలు మెరుగుపర్చాలి



**ముద్ర ప్రతినిధి, నిర్మల్:** నిర్మల్ జిల్లాలోని నిర్మల్, భైంసా ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యాలను మెరుగు పరచాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ సంయుక్త కార్యదర్శి సయ్యద్ హైదర్ కోరారు. ఈ మేరకు ఆయన ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. నిర్మల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని సిటి స్కాన్ యంత్రం పని చేయక నెలలు గడుస్తున్నా మరమ్మతుకు నోచుకోవటం లేదన్నారు. ఫలితంగా నిరుపేద రోగులు వేల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. భైంసా ఆసుపత్రిలో వైద్యులు సమయపాలన పాటించడం లేదని, ఉదయం 11:30 గంటలకే ఓపీ గదులు ఖాళీ అవుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. డెంటల్, రేడియాలజీ వంటి కీలక విభాగాల్లో వైద్యులు అందుబాటులో లేకపోవ డంతో గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు సరైన వైద్యం అందించకుండా, నిర్మల్ తదితర ప్రాంతాలలోని ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్న సంఘటనలు చాలా కాలంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## నిర్మల్ డీఎస్పీగా శ్రీనివాస్



**ముద్ర ప్రతినిధి, నిర్మల్:** నిర్మల్ సబ్ డివిజన్ డి ఎస్పీగా పి.శ్రీనివాస్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డా.జి.జానకి షర్మిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ, నూతన శుభా కాంక్షలు తెలియజేశారు.

## బీజేపీ సంబరాలు

**ముద్ర, కోరుట్ల:** అసోం, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరిలో బీజేపీ కూటమి విజయం సాధించడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఆ పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. మండల అధ్యక్షుడు మల్యాల మారుతీ, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, మహేష్, కాసోజీ ప్రతాప్, గాందరి శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, ఆరే శివ, రాజాం, ప్రసాద్, భూమయ్య పాల్గొన్నారు.

# కరీంనగర్ లో బీజేపీ సంబరాలు

**- అసోం, బెంగాల్, పుదుచ్చేరిలో బీజేపీ కూటమి విజయంపై హర్షం**



**ముద్ర, కరీంనగర్ :** అసోం, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరిలో బీజేపీ కూటమి విజయం నేపథ్యంలో కరీంనగర్ లో ఆ పార్టీ కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. నగరంలోని తెలంగాణ చౌక్ వద్ద కార్యకర్తలు డ్యాన్సులు చేస్తూ, స్వీట్లు పంచుకుంటూ ఆనందోత్సాహాలతో మునిగిపోయారు. ఈ సంబరాల్లో కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ పాల్గొని కార్యకర్తలతో కలిసి ఉత్సాహాన్ని పంచుకున్నారు. అలాగే కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కూడా బీజేపీ నేతలు వేడుకలు నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు స్వీట్లు తినిపిస్తూ కార్యకర్తలు నినాదాలు చేశారు. బీజేపీ మహిళా మోర్చా నేతలు బ్యాండ్ మేళం వాయిస్తూ నృత్యాలు చేస్తూ సంబరాల్లో పాల్గొన్నారు. మొత్తంగా కరీంనగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

# తెలంగాణ ప్రభుత్వం రైతు పక్షపాతి

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**ముద్ర ప్రతినిధి, జగిత్యాల:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీ పూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమంలో భాగంగా సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలు, జాతీయ ప్రకృతి వ్యవసాయ కిట్లు అందజేసి, రైతులతో కలిసి భూసార రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. నేడు రాష్ట్రంలో మార్క్ పేడ్ రూ.10,000 కోట్ల నష్టాల్లో ఉందని, కేంద్ర ప్రభుత్వం మక్కలకు రూ.2,400 మద్దతు ధర కల్పిస్తుందని, కానీ చేతల్లో చూపడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలకు రూ.800 వరకు నష్టాన్ని భరిస్తూ మొక్కలు కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. బయట మార్కెట్ లో మొక్కజొన్న రూ.1500 గా ధర ఉందన్నారు. లక్ష్మీపూర్ గ్రామంలో సీడ్ ప్రాసెస్ యూనిట్ పూర్తి చేయటానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఏఓ భాస్కర్, ఏడీఏ తిరుపతి నాయక్, ఏఎంసీ ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, సర్పంచ్ కవిత ,ప్రొఫెసర్ సుజాత, సైంటిస్ట్ లు రవి రాజేష్ స్వాతి ఈఈఓ హరీష్, మాజీ సర్పంచులు చెరుకు జాన్, తిరుపతి రెడ్డి, గర్వాన్దుల గంగన్న, మాజీ ఆత్మ ఛైర్మెన్ ఏలేటి రాజీ రెడ్డి, పురిపాటి రాజీ రెడ్డి, బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, బాపూరెడ్డి, మల్లేష్, ధనేశ్వర్ రావు, గిద్దె రాజు, శంకర్, తిరుపతి, రాజేష్, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# అంత్య పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**మహదేవపూర్, ముద్ర:** పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో మే 21 నుంచి జూన్ 1 వరకు జరిగే సరస్వతి పుష్కరాలకు భక్తులకు ఇబ్బందుల తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. సోమవారం కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ, స్నాన ఘట్టాల వద్ద రక్షణ, దేవాలయం వద్ద భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మూడు ప్రధాన రూట్ల నుండి వచ్చే వాహనాలకు 250 ఎకరాలలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసినట్లు తెలి పారు. 40 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా ఉన్నందున 2500 పోలీసులు విధులు నిర్వహించనున్నారని తెలిపారు. భూపాలపల్లి నుండి కాళేశ్వరం వరకు ఉన్న జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సులు, వీవీఐపిలు మాత్రమే ప్రయాణిస్తారని తెలిపారు. మంచిర్యాల మీదుగా సిరువంచ ద్వారా కాళేశ్వరం చేరుకునే ఇతర రాష్ట్రాల భక్తులకు కన్నెపల్లి వద్ద పార్కింగ్ స్థలం కేటాయించినట్లు తెలిపారు. అక్కడి నుండి కాళేశ్వరం దేవాలయం వరకు షటిల్ బస్సులు, ఆటోల సౌకర్యం కల్పించబడుతుందన్నారు. మహాదేవపూర్ నుండి కాళేశ్వరం మధ్యలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తితే వాహనాలను బీరాసాగరు ద్వారా మహాదేవపూర్ పంపించబడతాయన్నారు. విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డిఎస్పీ సూర్యనారాయణ, ఎస్ ఐ తమాషారెడ్డి పాల్గొన్నారు.

## పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనండి

**- మంత్రి అడ్లూరికి ఆహ్వాన పత్రిక అందజేసిన కొండగట్టు ఆలయ అర్చకులు**



**ముద్ర న్యూస్, ధర్మపురి:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి పెద్ద జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు సోమవారం అర్చకులు, ఆలయ అధికారులు ఆహ్వాన పత్రిక అందజేశారు. హైదరాబాద్ లో మంత్రిని కలిసి సన్మానించి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెద్ద హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించాలని, జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని భక్తులకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. తాగు నీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని తక్కువ సమయంలో దర్శనమయ్యే విధంగా ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను మంత్రి ఆదేశించారు.

## జగిత్యాల ధ్యానం నిల్వలు కోసం సిరిసిల్ల గోదాములు కేటాయించండి..

**- ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి అడ్లూరి**



**ముద్ర, హైదరాబాద్:** జగిత్యాల జిల్లాలో రబీ సీజన్లలో రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆఫరల్ పార్కులో ఉన్న గోదాములను కేటాయించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. సోమవారం హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆకాల వర్షాలు, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో గత ఖరీఫ్ సీజన్ లో రైతుల వద్ద రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యం సుమారుగా మూడున్నర లక్షల మెట్రిక్ టన్నులు జగిత్యాల జిల్లాలోని రైస్ మిల్లులో నిలిచిపోయిందని తెలిపారు. ఈ రబీ సీజన్ లో జిల్లాలో మూడు లక్షల ఎకరాల వరి సాగు చేశారని సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం దిగుబడులు వస్తాయని అంచనా ఉందని మంత్రి వివరించారు. ప్రస్తుతం కొనుగోలు ప్రారంభమైన నేపథ్యంలో ధాన్యం నిలువ చేయడానికి రైస్ మిల్లులో స్థలం లేక తూకం వేసిన ధాన్యం లారీలు మిల్లుల వద్ద వేచి ఉంటున్నాయని మంత్రి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అఫరాల్ పార్కులో ఉన్న గోదాముల్లో జగిత్యాల జిల్లా ధాన్యం నిల్వ చేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.

## కాళేశ్వర ముక్తీశ్వర స్వామి సేవలో పీసీసీ చీఫ్



**మహదేవపూర్, ముద్ర:** కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్న పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు దర్శిచుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మోహన్ శర్మ స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీసీసీ ప్రెసిడెంట్ కరుణాకర్, ఆలయ ఈవో మహేష్, సర్పంచ్ మోహన్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు గడువులోగా పూర్తి చేయాలి

**ముద్ర ప్రతినిధి, నిర్మల్:** ధాన్యం కొనుగోలు ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సారంగాపూర్ మండలం ఆలూరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు. కొనుగోలు తీరును పరిశీలించారు. కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ ధాన్యం అమ్మేందుకు వచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఆర్డీఓ విజయలక్ష్మి , డీఎం సివిల్ సప్లయిస్ సుధాకర్, తహసీల్దార్ విజయ కాంతారావు, ఎంపీడీవో లక్ష్మి కాంతా రావు, సర్పంచ్ ఈర్ల చిన్నయ్య పాల్గొన్నారు.

## సన్న వడ్ల సాగుతోనే రైతులకు మేలు

**ముద్ర, కోరుట్ల:** సన్న వడ్ల సాగుతోనే మేలు జరుగుతుందని ఏఓ నాగమణి రైతులకు సూచంచారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' లో భాగంగా సోమవారం ఏకిన్ పూర్ లో వ్యవసాయ, ఉద్యానవన అధికారులు రైతులతో ముఖాముఖి మాట్లాడి, రాబోయే సీజన్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఏఓ నాగమణి మాట్లాడుతూ రైతులు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నరేష్, అలాగే ఏఎంసీ అధికారులు, ఉద్యానవన శాఖాధికారి అన్వేష్ కుమార్, వార్డు ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## అర్జీలను వెంటనే పరిష్కరించాలి




**ముద్ర, కోరుట్ల:** కోరుట్ల ప్రజావాణిలో వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆర్డీఓ ఎల్. జీవాకర్ రెడ్డి ఆదేశించారు. పట్టణంలో రెవెన్యూ డివిజన్ స్థాయిలో నూతనంగా ప్రజావాణిని సోమవారం ప్రారంభించారు. ప్రజల నుండి వినతులను అధికారులు స్వీకరించారు. మొత్తం తొమ్మిది ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భగా ఆయన మాట్లాడారు. డివిజన్ స్థాయి అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక

# ముద్ర

మంగళవారం 05.05.2026

www.mudranews.in | @mudranews



# తూర్పు తెలంగాణ

## వరంగల్, ఖమ్మం, నల్గొండ

Warangal,Khammam,Nalgonda

**పిల్లల పెంపకం :**



క్వాలిటీ టైమ్ కేటాయించండిపిల్లలతో సమయం గడపడం వారి భావోద్వేగ అభివృద్ధికి చాలా అవసరం.

## మున్సిపల్ కమిషనర్ గా కె.చంద్రప్రకాష్ రెడ్డి



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** భువనగిరి మున్సిపల్ కమిషనర్ గా కె.చంద్రప్రకాష్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఫీజుల దోపిడీ నియంత్రించాలి



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఫీజుల నియంత్రణ చట్టాన్ని తుంగలో తొక్కి, ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో అంజిరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ "ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తెచ్చినా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ట్యూషన్ ఫీజు, డెవలప్మెంట్ ఫీజు, బిల్డింగ్ ఫండ్ పేరుతో పాఠశాల యాజమాన్యాలు తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి లోకేష్, జిల్లా నాయకులు మహేష్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు సన్మానం



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి:** సోమవారం భువనగిరి మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన చంద్ర ప్రకాష్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చెన్న స్వాతి మహేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు సమస్యలు వెంటనే పరిష్కారం దిశగా పనులు చెయ్యాలని కోరారు. పార్టీ లకతీతంగా భువనగిరి మున్సిపల్ అభివృద్ధి కి కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం వార్ కౌన్సిలర్ నగేష్ చీమల రాజు పాల్గున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి, వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 60 అర్జీలను స్వీకరించారు. రెవిన్యూ శాఖ 42, జిల్లా పంచాయతీ 2, సర్వే ల్యాండ్ 6 కోపరేటివ్ 2, జిల్లా పంచాయతీ 2, ఎస్సీ వెల్ఫర్, ఇరిగేషన్, మత్స్య శాఖ, ట్రాన్స్పోర్ట్, మున్సిపాలిటీ, సివిల్ సప్లైస్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి, డి.ఆర్.ఓ జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



### ప్రజావాణికి 105 దరఖాస్తులు

**ముద్ర, సూర్యాపేట జిల్లా ప్రతినిధి:** ప్రజావాణికి 105 దరఖాస్తులు వచ్చిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబంధించి 53 దరఖాస్తులు, డిఆర్డిఏ 7, డిపిఓ 5, డిఎం అండ్ హెచ్ ఓ 4 మిగిలిన 36 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించామన్నారు. జెడ్పీ సీఈఓ శిరీష, డిపిఓ యాదగిరి, డిఎంహెచ్వో పి వెంకటరమణ, సంక్షేమ అధికారులు శంకర్, నరసింహారావు, దయానంద రాని, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# బాధితులకు మొబైల్స్ అందజేత



**ముద్ర, సూర్యాపేట జిల్లా ప్రతినిధి:** జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు రూ.20 లక్షల విలువ గల 103 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి ఎస్పీ నరసింహ చేతుల మీదుగా 12వ సారి సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు అందజేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం, ఆర్థిక పరమైన అంశాలకు వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటుమ న్నారు, మొబైల్ చోరీకి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతున్నారు. ఒక్కో మొబైల్ రికవరీ చేయడానికి సైబర్ వారియర్స్ పోలీస్, టెక్నికల్ టీం పోలీసు సిబ్బంది చాలా కృషి చేశారు, ఇతర రాష్ట్రాల వారి నుండి ఈ మొబైల్స్ ను రికవరీ చేశారు. పోలీసు శాఖ పెద్దమొత్తంలో ఫోన్స్ రికవరీ చేసి ఇక్కడ భాదితులకు అందించడం జరిగినది అన్నారు. అత్యాసకు పోయి సైబర్ మోసాల బారిన పడోద్దు తక్కువ వడ్డీకి లోన్స్ ఉన్నాయి, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు, బహుమతులు వచ్చాయి అంటే నమ్మి అపరిచితులకు డబ్బులు పంపవద్దు, వ్యక్తిగత వివరాలు చెప్పవద్దు, మీ పిల్లలు డ్రగ్స్, అమ్మాయిల రవాణా లాంటి కేసుల్లో చిక్కుకున్నారు. డిజిటల్ అరెస్ట్ చేస్తాం అని సిబిఐ సిఐడి లాంటి దర్యాప్తు సంస్తల పేర్లు చెప్పి డబ్బులు కడితే కేసు నుండి తప్పిస్తాము అంటారు ఇది నమ్మవద్దు అని తెలిపారు. మీ ప్రాంతాల్లో జరుగుతున్న అశాంఘిక చర్యలు, అక్రమ రవాణాపై సమాచారం ఇవ్వాలని, సమాజంలో జరుగుతున్న అసాంఘిక చర్యలు, అక్రమాలు, అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రశ్నించే ప్రతిఒక్కరు యూనిఫాం లేని పోలీసు, వీటిపై సమాచారం ఇవ్వాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు, మొబైల్స్ పొందిన బాధితులు ఎస్పీ, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటీ కోర్ సిబ్బంది, పోలీస్ సైబర్ వారియర్స్, బాధితులు ఉన్నారు.

## పీఏసీఎస్ చైర్మన్ గా సైదులు బాధ్యతలు స్వీకరణ

**ముద్ర, తుంగతుర్తి:** మండల కేంద్రంలోని ది రైతు సేవా సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ గా గుడిపాటి సైదులు సోమవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. హైకోర్టు తీర్పు మేరకు బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తామన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. రైతులకు సకాలంలో యూరియా, ఎరువులు, విత్తనాలను అందజేస్తూ సొసైటీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సొసైటీ ఇంఛార్జ్ పర్సన్ గా పనిచేస్తున్న బడే సాబ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ



డైరెక్టర్లు మోడం శ్రీలత, పెండెం యాదగిరి, కాకులారపు భిక్షం రెడ్డి, పులుగుజ్జ యాకయ్య, ఎనగందుల రామచంద్రు, సొసైటీ కార్యదర్శి శేర్ల యాదగిరి, సిబ్బంది మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

# 25 అంశాలకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం





**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** మున్సిపల్ సమావేశంలో 25 అంశాలను కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ తెలిపారు. సోమవారం భువనగిరి పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో చైర్పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి అధ్యక్షతన వైస్-చైర్పర్సన్ పోతంశెట్టి మంజుల, మున్సిపల్ కమీషనర్ కె.చంద్రప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్ సాధారణ సమావేశము నిర్వహించిన్నట్లు చెప్పారు. ఏజెండా అంశాలలో పొందుపర్చిన మొత్తం 25 అంశాలపై చర్చించి అన్ని అంశములను ఆమోదించడం జరిగిందన్నారు. ఈ అంశాలలో 2026-27 ఆర్థిక సం॥నకు సంబంధించిన వివిధ నిర్వహణ పరమైన పనులు కౌన్సిల్ వేతనం, కార్యాలయ ఉద్యోగులు, నీటి సరఫరా, పారిశుద్ధ్య కార్మికుల యొక్క జీతభత్యములు చెల్లించుట, నీటి సరఫరా నిర్వహణ పనులు మోటర్లు, పంపు సెట్లు, పవర్ బోర్లు కొనుగోలు, మరమ్మత్తులు, పురపాలక సంఘ వాహనముల మరమ్మత్తులకు, హెచ్.యం.డబ్ల్యు.ఎస్. వారికి నీటి బిల్లు చెల్లింపు, వీధి దీపాలు, నీటి సరఫరా, కార్యాలయ విధ్యుత్ చార్జీల చెల్లింపులు ఉన్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గ్రీన్ ఫెన్సింగ్ /చైన్ లింక్ ఫెన్సింగ్, ల్యాండ్ స్కేపింగ్ చేయుట, సాంకేతిక సేవల నిర్వహణ రుసుము, రోడ్ల మరమ్మత్తులు, వివిధ అభివృద్ధి మరియు నిర్వహణ పనులు చేపట్టుట, షాపులు, కురగాయల షాపులు, గంజ్ మీట్ మార్కెట్ షాపులు, ఆబాది మీట్ మార్కెట్లలో గల వివిధ షాపులకు బహిరంగ వేళము నిర్వహించుట, పారిశుద్ధ్య వాహనములకు డిజిల్ / పెట్రోల్ నిర్వహణ కొరకు, అనాధ శవాల దహన సంస్కారాల నిర్వహణ కొరకు, పారిశుద్ధ్య నిర్వహణ నిమిత్తం బ్లీచింగ్ పౌడర్, సున్నం, ఫినాయిల్, ఫ్లోర్ క్లినింగ్, టాయిలెట్ క్లినింగ్, మలాథియన్ ఆయిల్, పారిశుద్ధ్య వాహనములకు భీమా నిర్వహణ వంటి అంశము చర్చించి మొత్తం 25 అంశములలో 15 అంశములు ఆమోదించిన్నట్లు చెప్పారు. ఒక్క అంశమును పాక్షికంగా ఆమోదించి, ఇంకొక అంశములో బడ్జెట్ను సవరించి ఆమోదించడం జరిగిందన్నారు. మిగిలిన 8 అంశములను వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను భూమిలేని పేదలకు పంచాలి

● తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ




**ముద్ర, ఆలేరు:** జిల్లాలో ఐదు మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి జిల్లావ్యాప్తంగా పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాదారు పాసుబుక్కులు ఇచ్చి, మిగులు భూములను భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామ పరిధిలోని కే.బి.ఆర్ ఫంక్షన్హాల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల 11వ మహాసభ బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కేతావత్ లక్ష్మి అధ్యక్షతన జరగగా ఈ మహాసభకు ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రోజురోజుకు గ్రామాలలో ఫామ్ హౌస్ ల పేరుతో, తోటల పేరుతో మళ్లీ కొంతమంది దగ్గరికి వందలాది ఎకరాల భూమి పోగవుతుందని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో పంటలు పండే భూములను కూడా పడావ పెట్టి ఆహార కొరతను కూడా సృష్టిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ ఈనెల 18, 19 తేదీలలో రామన్నపేట మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి పౌలు పాల్గొని మాట్లాడిన అనంతరం 17 మందితో నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా జూకంటి పౌలు ఉపాధ్యక్షులుగా కేతావత్ లక్ష్మి, పుట్టల రత్నం, చెక్కిళ ఉపెంద్ర, సహాయ కార్యదర్శిగా సైదాపురం నరసయ్య, ఎలగందుల రాములు, గ్యార అండాలు, ఈరసరపు ఆంజనేయులు మిగతా వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో గ్యార భాస్కర్, కోళ్ల సదానందం, శ్రీనివాస్, చెక్కిళ్ళ అంజమ్మ, గౌరమ్మ, కలమ్మ, లక్ష్మయ్య, ఉప్పలయ్య, సుధాకర్, రత్నం, యాదగిరి, విజయ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఐలయ్య నోరు అదుపులో పెట్టుకోవాలి



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి:** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రావు విమర్శించే స్థాయి నీకు లేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హరీష్ రావుకు మెదడు మోకాళ్ళకు వచ్చిందని వ్యాఖ్యానించడం సరికాదన్నారు. పెద్ద స్థాయి నాయకులను విమర్శిస్తే మంత్రి పదవి వస్తుందని అనుకోవడం నీ భ్రమ అన్నారు. ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి మెప్పుకోసం నోటికొతతతచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. హరీష్ రావుకు బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గంలో అక్రమాలను బయటపెడతా మన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ మాజీ అధ్యక్ష కార్యదర్శులు దేవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జనగాం పాండు, యాదగిరిగుట్ట మండల మాజీ అధ్యక్షులు కర్రి వెంకటయ్య, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, కేశవపట్నం రమేష్, శాగంటి నరసింహ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఐలయ్య నోరు అదుపులో పెట్టుకో...హరీష్‌రావుని విమర్శించే స్థాయి నీకు లేదు : బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రావు విమర్శించే స్థాయి నీకు లేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హరీష్ రావుకు మెదడు మోకాళ్ళకు వచ్చిందని వ్యాఖ్యానించడం సరికాదన్నారు. పెద్ద స్థాయి నాయకులను విమర్శిస్తే మంత్రి పదవి వస్తుందని అనుకోవడం నీ భ్రమ అన్నారు. ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి మెప్పుకోసం నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. హరీష్ రావుకు బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గంలో అక్రమాలను బయటపెడతామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ మాజీ అధ్యక్ష కార్యదర్శులు దేవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జనగాం పాండు, యాదగిరిగుట్ట మండల మాజీ అధ్యక్షులు కర్రి వెంకటయ్య, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, కేశవపట్నం రమేష్, శాగంటి నరసింహ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరినీ మోసం చేసిన ప్రభుత్వం

**ఆర్మూరు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**





**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** రాష్ట్ర ప్రభుత్వం రైతులను, యువకులను, మహిళలను అందరినీ మోసం చేసిందని ఆర్మూరు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. సోమవారం బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ అధ్యక్షతన స్థానిక ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తి అవినీతి మయంలో కురుకుపోయిందని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ప్రజలను గోస పెడుతున్నాయన్నారు. ప్రభుత్వం వడ్లను కొనకుండా రైతులను ఇబ్బంది పెడుతుందని, రైతుబంధు కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే గుర్తుకొస్తుందని ఎన్నికలబందుగా మారిందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో బిజెపి దూసుకుపోతుందని, రాష్ట్రంలో అధికారంలోకి రానున్నది బిజెపి పార్టీ నే అన్నారు. ఈనెల 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరగనున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి తాడూరు శ్రీనివాస్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కార్యకర్తలు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో రావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, తుమ్మల మురళీధర్ రెడ్డి, మాయ దశరథ, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, బోయినపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, గూడూరు నరోత్తం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొప్పుల యాదిరెడ్డి, కాదురి అచ్చయ్య, చందా మహేందర్, జిల్లా కార్యదర్శులు తడిసిన మల్లారెడ్డి, వైజయంతి, మేడి కోటేష్, లక్ష్మీనారాయణ, కామిటికారి కృష్ణ, జిల్లా మీడియా కన్వీనర్ ఆకుతోట రామకృష్ణ, కార్యాలయ కార్యదర్శి మంగు నరసింహారావు, దురా పతి లక్ష్మీనారాయణ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పకీర్ రాజేందర్ రెడ్డిపట్టణ 5వ వార్డు కౌన్సిలర్ ఎండి యాస్మిన్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కసూరి మాధురి, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, భువనగిరి మండల అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్ల నర్సింగ్ రావు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, వివిధ మండలాధ్యక్షులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
మంగళవారం 05.05.2026
www.mudranews.in | @mudranews



**పిల్లల పెంపకం:**

ప్రేమ & కఠినత మధ్య సమతుల్యత
అతి ప్రేమ పిల్లలను అజాగ్రత్తగా చేస్తుంది, అతి కఠినత్వం వారిలో భయం పెంచుతుంది. రెండింటికీ మధ్య బ్యాలెన్స్ అవసరం.



# రైతులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

**- కేసీఆర్ బయటకు వస్తాడనే రైతు భరోసా వేశారు**

**- ఎమ్మెల్యే హరీష్ రావు**



**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట:**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. సిద్దిపేట రూరల్ మండలం బుస్సాపూర్ గ్రామం లో జరుగుతున్న బీరప్ప ఉత్సవాల్లో సోమవారం ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. బీరప్ప మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు బీరప్ప దేవాలయం ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిగిందన్నారు. పది రోజుల పాటు బీరప్ప ఉత్సవాలు కుటుంబ సమేతంగా ఘనంగా జరుపుకుంటారన్నారు. గొర్రెలకు డీడీలు కట్టిన ప్రతి ఒక్కరికి వంద శాతం గొర్రెల పంపిణీ చేసిన ఘనత బీ ఆర్ ఎస్ ప్రభుత్వాని ది అన్నారు. యూనిట్ ఇప్పించిన కురుమ సంఘా భవన నిర్మాణానికి సహకరించామన్నారు.

కురుమ సంఘం భవనం కట్టుకున్నాం చుట్టూ సీసీ పొయించాను, గుడికి స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో 5 లక్షలు ఇచ్చానట్లు తెలిపారు. గొర్రెల షెడ్లు నిర్మించామని, బీరప్ప గుడి కి తమ నాన్న పేరు మీద లక్ష రూపాయల తో రీలింగ్ వేశామన్నారు. మినీ ట్యాంక్ కూడా ఏర్పాటు చేశామన్నారు. పదేళ్ల లో గ్రామం అభివృద్ధి ఆదర్శం గా నిలుపుకున్నామని తెలిపారు.. బుస్సా పూర్ మీదుగా రింగ్ రోడ్డు వేసుకున్నామన్నారు. గ్రామం లో అన్నీ కుల సంఘాలకు భవనాలు నిర్మించామని తెలిపారు. ఎల్లమ్మ గుడి వద్ద ఊరు అందరి కోసం ఫంక్షన్ హల్ 30లక్షల తో నిర్మించామన్నారు.. మీరు అడిగిన ప్రతి రోడ్డు ఇచ్చినాన్నారు. బడిని మంచి గా చేసుకున్నమన్నారు.. ఇలా అన్నీ రకాలుగా అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతు లను తిప్పలు పెడుతున్నారన్నారు.. కేసీఆర్ బయటకు వస్తే రైతు భరోసా వేస్తున్నారన్నారు.. వడ్లు. మక్కలు 22 రోజుల నుండి కొనక కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని చెప్పారు. కేసీఆర్ బయకొస్తే భయపడి ఎకరానికి రైతు భరోసా వేసిందన్నారు.న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 22 రోజుల నుండి వడ్లు, మక్కలు కొనక రైతులను తిప్పలు పెడుతున్నారు. కేసీఆర్ ఉన్నపుడు లేని తిప్పలు ఇప్పుడు ఎందుకు వచ్చిందన్నారు. బుస్సా పూర్ కు లిఫ్ట్ మంజూరు చేశామని తొంబై శాతం పనులు తాను నీళ్ల మంత్రి గా ఉన్న సమయం లోనే పూర్తి చేసుకున్నామన్నారు. త్వరలోనే పనులు పూర్తి చేసుకొని లిఫ్ట్ తో పంట పొలాల వాకిట్లో కి నీళ్లు వచ్చేలా కృషి చేస్తానాన్నరు.

## వేతనాలు ఇప్పించాలని కలెక్టర్ కు వినతి

**ముద్ర ప్రతినిధి, మెదక్:**
తమ పెండింగ్ వేతనాలు ఇప్పించాలని మెదక్ జిల్లా టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్లు సోమవారం కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. 2025 ఏప్రిల్ నుంచి పెండింగ్ లో ఉన్నందున తమ కుటుంబాలను పోషించుకోవడం చాలా కష్టంగా మారిందని. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విన్నవించారు. మార్చి 31 నాటికి మా సేవలు రద్దు చేయబడ్డ నాటి నుంచి మా జీవితాలు ఆగమ్యగోచరంగా తయారయ్యాయన్నారు. ఈ పరిస్థితుల్లో, డబ్బులు లేకపోవడంతో కొత్త ఉపాది అవకాశాల కోసం ముందుకు సాగడం కూడా సాధ్యం కావడం లేదన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఉమా మహేశ్వర్, ప్రవీణ్ కుమార్, దుర్గేష్ తదితరులు ఉన్నారు.

## రైతులను మోసం చేస్తే ఊపేక్షించం

**ముద్ర, హైదరాబాద్:**
ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊపేక్షించేది లేదని నస్రుల్లాబాద్ డిసీవో రామ్మోహన్, డీఎస్వో వెంకటేశ్వర్లు, డీఎం శ్రీశాంత్ అన్నారు. రైస్ మిల్లర్లు తరుగు పేరిట తమకు అన్యాయం చేస్తున్నారని రైతులు ఫిర్యాదు చేశారు. దీంతో డీసీవో, డీఎస్వో, డీఎం సోమవారం మైలారం గ్రామానికి వచ్చి రైతులతో సమావేశమయ్యారు. తరుగు ఏ విధంగా తీస్తున్నారని ఆరా తీశారు. రైస్ మిల్లర్లు తరుగు తీయొద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని ఎలాంటి తరుగు తీయకుండా దిగుమతి చేసుకోవాలని మిల్లర్లకు ఆదేశించారు. తహసీల్దార్ సువర్ణ, విండో కార్యదర్శులు నరేందర్, జాకీర్, శ్రీనివాస్ మోహన్, సుధాకర్ ఉన్నారు.


## ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**ముద్ర, హైదరాబాద్:**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నిజామాబాద్డీడీ సీసీ అధ్యక్షులు కాటిపల్లి నగేష్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష పార్టీలు అన్నదాతలను తప్పుదోవ పట్టిస్తూ ఆందోళనకు గురిచేస్తున్నారని.. వారి మాటలను నమ్మొద్దని సూచించారు. సోమవారం డిచ్పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగేష్ రెడ్డి మాట్లాడుతూ.కేంద్రం తీరు వల్లనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

# 8న సంగారెడ్డి లో మెగా జాబ్ మేళా

**- నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి**

**- కలెక్టర్ హైమావతి**




**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట:**
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 8న సంగారెడ్డి పట్టణంలో ఉమ్మడి మెదక్ జిల్లాలోని నిరుద్యోగ యువకుల కోసం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు సిద్దపేట జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక జాబ్ మేళా పోస్టర్లను సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 8వ తేదీన ఉదయం 8:00 గంటల నుండి సంగారెడ్డి పట్టణంలోని తార డిగ్రీ కాలేజీలో ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించిన యువతకు జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ జాబ్ మేళాలో 250 పైగా వివిధ రంగాలలో గల ప్రైవేట్ కంపెనీలు పాల్గొని తమ కంపెనీలకు/సంస్థలకు అవసరమైన వారిని వారి విద్యా అర్హతల ఆధారంగా ఎంపిక చేసుకుంటారని అన్నారు. మినిమం 10 వ తరగతి పాసైన వారి నుండి ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ వీటి తో పాటు ఇతర అన్ని రకాల అర్హతలు గల వారు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ అవకాశాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ జిల్లా యువతకు పిలుపునిచ్చారు. జాబ్ మేళాలలో జిల్లాలోని యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగాలకు సాధించాలని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీ సీఈఓ రమేష్, డీపీఆర్ఓ రవికుమార్, సీపీఓ దశరథ్, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

**- కలెక్టర్ ప్రతిమా సింగ్**



**ముద్ర ప్రతినిధి, మెదక్:**
ఎక్కువ ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. సోమవారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు రైతు వేదికల్లో రైతు వారోత్సవాలు నిర్వహించారు. కౌడిపల్లి రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొని మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలైన కూరగాయలు, పూల మొక్కలు సాగు చేసుకోవాలని సూచించారు. కౌడిపల్లి, చేగుంట, తూప్రాన్ లో కొందరు రైతులు ఆ దిశగా సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరలో ఉందని, మార్కెట్ చేసుకోవడానికి సులువుగా ఉంటుందన్నారు. రైతు వారోత్సవాలు ఈ నెల 9 వరకు అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, రైతు వేదికలు, క్లస్టర్ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, ప్రజాభిమానాన్ని పొందేలా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, స్థానిక వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# అర్బన్ చాలెంజ్ ఫండ్ కు మెదక్ ఎంపిక



**ముద్ర ప్రతినిధి, మెదక్:**
అర్బన్ చాలెంజ్ ఫండ్ కు తెలంగాణలో కొన్ని మున్సిపాలిటీలను ఎంపిక చేయగా, అందులో మెదక్ మున్సిపాలిటీ ఎంపికైందని మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతిరాజ్ తెలిపారు. ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు కృషి వలన మెదక్ లోని పిల్లి కొట్టాల వద్ద అసంపూర్తిగా ఆగిపోయిన మున్సిపల్ వెంచర్ అభివృద్ధికి 8 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు. వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ,అటవీ భూముల సరిహద్దు సమస్యలు పరిష్కరించాలి




**ముద్ర ప్రతినిధి, మెదక్:** రెవెన్యూ,అటవీ భూముల సరిహద్దు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్, అటవీ, సివిల్ సప్లై, హౌసింగ్, రెవెన్యూ, మిషన్ భగీరథ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. రెవెన్యూ,అటవీ భూముల సరిహద్దు సమస్యలను పరిష్కరించాలన్నారు. ధాన్యం కోనుగోలు లో లోడింగ్, ఆన్ లోడింగ్ పక్రియ త్వరగా పూర్తి చేయాలని, వేసవిలో త్రాగు నీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని తెలుసుకున్నారు. త్వరగా నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేపట్టాలని ఆదేశించారు. సాదా బైనామాలు పరిశీలించాలని, జనగణన ప్రక్రియలో ప్రజలను భాగస్వామ్యం, స్వీయ గణనలో అధికారులు భాగస్వామ్యం కావాలన్నారు. సంక్షేమ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తరించాలని, సభ్యత్వం పెంచాలని సూచించారు. ఈ అటవీశాఖ అధికారి జోజీ, ఆర్డీవోలు తసిల్దార్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల సంబరాలు



**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట :** పశ్చిమ బెంగాల్, అస్సాం, పాండిచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించిందని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ సంతోషం వ్యక్తం చేశారు. 5 రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ మంచి ఫలితాలు రావడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం పార్టీ నాయకులతో కలిసి పాత బస్టాండ్ వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది అభివృద్ధి ఆధారిత రాజకీయాలకు, ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కేరళం, తమిళనాడులో కూడా బీజేపీ ఓటు శాతం పెంచుకొని సీట్లు గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయాలు భయపెట్టే రాజకీయాల నుండి నమ్మకం, అభివృద్ధి వైపు మలుపు అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ మెజార్టీ సీట్లు గెలిచి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్, గుండ్ల జనార్ధన్, కెమ్మసరం సంతోష్, చెంది సత్యనారాయణ, తాటికొండ శ్రీనివాస్, గందె సంతోష్, పవన్, మహేందర్, గణేష్, కరుణాకర్, యాదగిరి, వెంకట్రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ‘తెలంగాణలోనూ మార్పు ఖాయం’



**ముద్ర, హైదరాబాద్:** నిజామాబాద్ అర్బన్: రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోనూ మార్పు ఖాయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రజలు మార్పు కోరుకున్నారని, మమతా బెనర్జీ అరాచక పాలన నుంచి విముక్తి పొందేందుకు భాజపాను గెలిపించారని అన్నారు. పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో భాజపా గెలిచిన నేపథ్యంలో సోమవారం నగరంలో పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బెంగాల్‌లో భాజపా చరిత్ర సృష్టించిందన్నారు. ఊహించిన దానికంటే భారీ సీట్లు కైవసం చేసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు అభివృద్ధిని, పారదర్శకతను, భద్రతను కోరుకుంటున్నారని మరోసారి నిరూపితమైందన్నారు. ప్రధానంగా బెంగాల్ ప్రజలు భయం, అవినీతి, అశాంతిపై తిరుగుబాటు చేశారని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోనూ మార్పు ఖాయమని స్పష్టం చేశారు. అనంతరం టపాసులు పేలుస్తూ.. మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నాగిరెడ్డిపేట్‌లో సంబరాలు..

పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మడుపు శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణలోనూ భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వం గద్దె దింగడం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు హనుమాన్లు, శ్రీకాంత్, బోయిని బాలయ్య పాల్గొన్నారు.

Printed and published by Executive Director Aliminati Indra Reddy, on behalf of M/s Networth Media Private Limited. Printed at Colour Dot Graphics, Ali cafe X Road, Amberpet, Hyderabad–500013.Published at H. No. 6–3–569/2, unit 4A Fourth Floor, Kamadhenu, Rockdale compound, Somajiguda, Hyderabad–500082. Editor: Y. Narender Reddy. RNI No: TELTEL/2013/50413. email: mudradaily@gmail.com